


రైతులు పంట మార్పిడి విధానాన్ని పాటించాలి

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 9 మే 2026 పేజీలు : 14

# స్వీయ గణనకు ఈ నెల 10 వరకు మాత్రమే అవకాశం

**జిల్లాలోని ప్రతి ఒక్కరు స్వీయ గణన చేసుకోండి**

**అభివృద్ధికి మూలమైన జన గణంలో పాల్గొనండి**

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపు**




**నల్గొండ మే 08(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

2027 జనగణన లో భాగంగా స్వీయ గణన చేసుకునేందుకు ఈ నెల 10 వరకు మాత్రమే అవకాశం ఉందని, అందువల్ల జిల్లాలోని ప్రతి ఒక్కరు స్వీయ గణన చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. స్వీయ జనగణన పై ప్రజల్లో అవగాహన కల్పించే నిమిత్తం శుక్రవారం ముఖ్య ప్రణాళిక అధికారి, నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఎన్జీ కళాశాల నుండి క్లాక్ టవర్ వరకు నిర్వహించిన "జనగణన నడకను" జిల్లా కలెక్టర్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డిలు ఎన్ జి కళాశాల వద్ద జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం క్లాక్ టవర్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2027 జనగణంలో భాగంగా ముందుగా స్వీయ గణన, గృహాల లెక్కింపు , జనగణన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత నెల 26 నుండి ప్రారంభమైన స్వీయ గణన ఈనెల 10 తో ముగుస్తుందని, జిల్లాలోని ప్రతి ఒక్కరు...మిగతా 2లో

## వడదెబ్బకు గురై వ్యక్తి మృతి

**నార్కట్ పల్లి, మే 8 ( ప్రజా జ్యోతి):**



గత కొద్దిరోజులుగా పెరుగుతున్న ఎండ తీవ్రత కారణంగా నడింపల్లి రమేష్ ( రవి) వయసు 52 సంవత్సరాలు మృతి చెందారు. గ్రామస్తులు వివరాల ప్రకారం.. గత కొద్దిరోజులుగా రవి అవస్థతకు గుర య్యారు. ఆరోగ్య పరిస్థితి ఒక్కసారిగా విషమించడంతో ఇంటి వద్దనే కుప్ప కూలి మృతి చెందినట్లు వారు తెలిపారు. రవికుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించగా, గ్రామంలో విషాదకాలు అమ్ముకున్నాయి. విషయం తెలుసుకున్న స్థానికులు మరియు గ్రామ పెద్దలు కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు.

## శివారెడ్డిగూడెం ఐకేపీ కేంద్రం పరిశీలన

**భూదాన్ పోచంపల్లి, మే 8 (ప్రజాజ్యోతి)**

మండలంలోని శివారెడ్డిగూడెం గ్రామంలోని మోడల్ ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర సివిల్ సప్లై పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. ధాన్యం కొనుగోలు విధానం, తూకం, శుద్ధి, రైతులకు అందుతున్న సౌకర్యాలపై అధికారులు, రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ ఆదేశాల మేరకు కేంద్రాల నిర్వహణను పరిశీలిస్తున్నట్లు



తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి రోజారమణి, ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ నాగేశ్వరరావు, ఆర్ఐ వెంకట్ రెడ్డి, సర్పంచ్ బొక్క మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న ఓర్సు రాజ్ కుమార్

**ఆడబిడ్డ వివాహానికి 10,116 అందజేసిన సర్పంచ్ కాటం వెంకన్న**

**చిట్యాల మే 08 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబీకుడు ఓర్సు రాజు కుమార్తె వివాహానికి, తిరుమలనాథ స్వామి దేవస్థానం చైర్మన్ ఓర్సు రాజకుమార్ తన ఎన్నికల వాగ్దానంలో భాగంగా ప్రకటించిన రూ. 10,116/- ఆర్థిక సాయాన్ని శనివారం నాడు పెద్దకాపర్తి సర్పంచ్ కాటం వెంకటేశం చేతుల మీదుగా ఈ నగదును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలకు తమ వంతు సాయం అంది ంచడం సంతోషంగా ఉందని,రాజకుమార్ తన వాగ్దానానికి కట్టుబడి ఈ సాయం అందించారని



కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఓర్సు సైదులు,ఏర్పుల నరసింహ, శిరస్సు రవి,ఓర్సు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పంట మార్పిడి విధానాన్ని పాటించాలి

**హాలియా,మే8(ప్రజా జ్యోతి)**

రైతులు పంట మార్పిడి విధానాన్ని పాటించాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ యన్.నలిని,జీ.స్వాతి తెలిపారు.రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అనుముల మండలంలోని ఇబ్రహీంపేట గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.రైతులు సేంద్రియ ఎరువులతో పంటలు సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చు అని తెలిపారు.రసాయన ఎరువులు తగ్గించాలని సూచించారు.మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటలను సేద్యం చేసి అధిక ఆదాయాన్ని పొందాలని పేర్కొన్నారు. సాగునీటిని ఆదా చేసే పద్ధతులను ఈ సందర్భంగా వివరించారు. కార్యక్రమంలో ఎడిఎ ఎం.సరిత, ఏవో యం.వెంకన్న,ప్రేమలత, జనార్ధన్ రెడ్డి,వ్యవసాయ ఉద్యాన విస్తరణ అధికారులు,రైతులు పాల్గొన్నారు.

# యువకుడి దారుణ హత్య.. యువతి ఇంటి ముందు ఆందోళన.. ఉద్రిక్తం

**సికింద్రాబాద్,**

సికింద్రాబాద్ చిలకలగూడలో ఓ యువకుడి దారుణ హత్య ఉద్రిక్తతలకు దారి తీసింది. బీటెక్ విద్యార్థి యువన్‌ను కొందరు దారుణంగా చంపేశారు. ఈ హత్యకు ప్రేమ వ్యవహారమే కారణంగా పోలీసులు అనుమానిస్తున్నారు. యువతి ఇంటి వద్ద యువన్ తల్లిదండ్రులు, బంధువులు ఆందోళనకు దిగారు. నిందితులను తమకు అప్పగించాలంటూ డిమాండ్ చేశారు. యువతి కుటుంబసభ్యులే యువన్‌పై దాడి చేసి, కత్తులతో విచక్షణారహితంగా పొడిచి చంపేశారని మృతుడి బంధువులు ఆరోపిస్తున్నారు. యువతి ఇంటి వద్ద భారీగా పోలీసులు మోహరించారు. మృతుడి కుటుంబసభ్యులతో మాట్లాడి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. నిన్న(గురువారం) యువన్ తన స్నేహితులతో కలిసి చిలకలగూడలో ఓ ఇంట్లో క్రికెట్ మ్యాచ్ చూస్తున్న సమయంలో కొందరు వ్యక్తులు ఇంట్లోకి చొరబడ్డారు. అనంతరం కత్తులతో, మారుణాయుధాలతో యువన్‌పై దాడి చేశారు. తల, గొంతు, శరీరభాగాల్లో తీవ్రమైన కత్తిపోట్లు కావడంతో యువన్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. ఈరోజు(శుక్రవారం) ఉదయం యువన్ కుటుంబసభ్యులు యువతి ఇంటి వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని, నిందితులను అప్పగించాలని డిమాండ్ చేస్తున్నారు.

**నిందితులను పట్టుకుంటాం: సికింద్రాబాద్ జోన్ అడిషనల్ డీసీపీ నరసయ్య**

యువన్ హత్యకు సంబంధించిన వివరాలను సికింద్రాబాద్ జోన్ అడిషనల్ డీసీపీ నరసయ్య మీడియాకు తెలియజేశారు. 'రాత్రి 8:30 గంటల సమయంలో యువన్ అనే యువకుడు హత్యకు గురయ్యాడు. ప్రేమ వ్యవహారం హత్యకు కారణంగా ప్రాథమికంగా తెలుస్తోంది. మృతుడి కుటుంబం గతంలో సీతాఫల్‌మండిలో ఉండేది. ఆ సమయంలోనే యువతి, యువన్‌కు మధ్య ప్రేమ మొదలైంది. జవహర్‌నగర్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రావడంతో నాలుగు నెలల క్రితం అక్కడికి యువకుడి కుటుంబం షిఫ్ట్ అయ్యింది. నిన్న రాత్రి స్నేహితులతో కలిసి యువన్ మ్యాచ్ చూస్తున్న సమయంలో ఒక్కసారిగా దాడి చేశారు. యువన్‌కు తీవ్రమైన కత్తిపోట్లు అయ్యాయి. ఆస్పత్రికి తరలించాక మరణించాడు. హత్యలో పరమేశ్ అనే వ్యక్తితో పాటు మరో ఐదు మంది పాలుపంచుకున్నట్లు తెలుస్తోంది. నిందితుల కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశాం. త్వరలో నిందితులను అరెస్ట్ చేస్తాం. బాధిత కుటుంబానికి న్యాయం చేస్తాం. నిందితులకు డ్రగ్స్ అలవాటు ఉందా లేదా అని పరీక్షలు చేస్తాం.

# స్వీయ గణనకు ఈ నెల 10 వరకు మాత్రమే అవకాశం

## జిల్లాలోని ప్రతి ఒక్కరు స్వీయ గణన చేసుకోండి

## అభివృద్ధికి మూలమైన జన గణంలో పాల్గొనండి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపు







(మొదటి పేజీ తరువాయి)

స్వీయ గణనలో పాల్గొనాలని వారి వివరాలన్నింటిని ఇవ్వాలని కోరారు. ఇంటిలో నుండే స్వీయ గణన చేసుకోవచ్చని, 16 భాషల్లోగణన చేసుకునేందుకు అవకాశం ఉందని, మొబైల్ లోనే స్వీయ గణన చేసుకోవచ్చని, ఇది చాలా సులభమని తెలిపారు. ఈ నెల 11 నుండి ఎన్యుమరేటర్లు ఇల్లిల్లు తిరిగి హౌస్ లిస్టింగ్ చేస్తారని చెప్పారు. దేశ ప్రణాళిక, భవిష్యత్తు అభివృద్ధి అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసేందుకు జనగణన ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం పట్టణంలోని పెద్ద బండ వద్ద స్వీయ గణన పై ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ స్వీయ గణన సందర్భంగా అద్దె ఇంట్లో ఉన్న అక్కడి నుండే వివరాలను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. జన గణ మన సందర్భంగా సరైన సమాచారం ఇవ్వాలని, ఇది భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. జనగణన జనాభా లెక్కలకు తప్ప ఇతర దేనికి ఉపయోగించడం జరగదని, అందువల్ల ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఇంట్లో ఉన్న వారందరి వివరాలను తెలియజేయాలని, కుటుంబానికి ఒక ఎన్యుమరేషన్ ఐడి వస్తుందని, దీని ఆధారంగా ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు జనగణన జాప్యం లేకుండా త్వరత్వరగా చేసుకునేందుకు వీలవుతుందన్నారు. జిల్లాలో 20 లక్షల మంది జనాభా ఉండగా, 5,50,000 ఇండ్లు ఉన్నాయని తెలిపారు. ఇప్పటివరకు 12000 కుటుంబాలు స్వీయగణన చేసుకోవడం జరిగిందని, తక్కిన వారందరూ కూడా స్వీయ గణనలో భాగస్వాములు కావాలని పునరుద్ఘాటించారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ స్వీయ గణన పై ప్రజలలో అవగాహన కల్పించే నిమిత్తం" జనగణన వాక్" నిర్వహించడం జరిగిందని, అభివృద్ధికి జనాభా ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రజలు ఇంటి నుండే సెల్ ఫోన్ లో స్వీయ గణన చేసుకోవచ్చని, ఇందుకు కేవలం 10 పది నిమిషాలు కేటాయిస్తే సరిపోతుందని ,స్వీయ గణనకు రెండు రోజులు మాత్రమే అవకాశం ఉన్నందున జిల్లాలోని ప్రతి ఒక్కరు స్వీయ గణన చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ మేయర్ అష్రఫ్ అలీ, సెన్సెస్ జాయింట్ డైరెక్టర్ రఘు, సిపిఓ శ్రీనివాస్ నాయక్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శరత్చంద్ర, జిల్లా క్రీడలు యువజన సర్వీసుల అధికారి అక్బర్ అలీ, తహసిల్దార్ పరశురాం, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు, అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎన్ని ఇబ్బందులున్నా ప్రాణహిత ప్రాజెక్ట్‌ను నిర్మించి తీరుతాం: మంత్రి జూపల్లి కృష్ణారావు

**కొమురం భీం**

ప్రాణహిత ప్రాజెక్ట్ నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత బ్యారేజీ నిర్మాణ స్థలాన్ని మంత్రులు జూపల్లి కృష్ణారావు, గడ్డం వివేక్ వెంకట స్వామి, ఎమ్మెల్యేలు, అధికారులు పరిశీలించారు. నీటి లభ్యతపై ఇరిగేషన్ అధికారులతో చర్చించారు. నాటు పడవలపై నదీ ప్రవాహాన్ని మంత్రులు పరిశీలించారు. అనంతరం మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. ఉమ్మడి ఆదిలాబాద్‌లోని మూడు జిల్లాలకు సాగు నీరు అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. 150 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణం జరుగుతుందని మంత్రి వెల్లడించారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని అన్నారు. ముంపుకు గురయ్యే ప్రాంతాలకు నష్ట పరిహారం చెల్లిస్తామని చెప్పారు. ఎల్లుండి(మే 10) తెలంగాణకు వస్తున్న ప్రధాని మోదీ పెద్దమనసుతో ప్రాజెక్ట్ నిర్మాణానికి అనుమతులివ్వాలని కోరారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రాణహిత ప్రాజెక్ట్ నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు.

**ప్రాణహిత మరుగున పడటానికి కారణం కేసీఆర్: మంత్రి వివేక్**

ప్రాణహిత ప్రాజెక్ట్ మరుగున పడటానికి కారణం మాజీ సీఎం కేసీఆర్ అని మంత్రి వివేక్ వెంకట స్వామి ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో రూ.లక్ష కోట్లు దోచుకున్నారన్నారు. ప్రాణహిత ప్రాజెక్ట్ కూడా నిర్మిస్తామని ఈ ప్రాంత ప్రజలను మభ్యపెట్టారని వ్యాఖ్యానించారు. ప్రాజెక్ట్ నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. తెలంగాణ బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేలు కూడా సహకరించాలని మంత్రి వివేక్ కోరారు.

# యువత నిబద్ధతతో పనిచేయాలి: మంత్రి కొండా సురేఖ

**హనుమకొండ,**

యువత మత్తుపదార్థాలకు బానిస కావొద్దని మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యానించారు. యువత నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. టాలెంట్ ఆధారంగా మాత్రమే ఉద్యోగాలు వస్తాయని పేర్కొన్నారు. ఉద్యోగాల్లో మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ఈరోజు (శుక్రవారం) ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా కాళోజీ కళాక్షేత్రంలో మెగా జాబ్‌మేళా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, కలెక్టర్ సత్యశారదదేవి పాల్గొన్నారు. ఈ జాబ్‌మేళాకు నిరుద్యోగులు భారీగా హాజరయ్యారు.

# కోదాడలో ప్రభుత్వ ఆస్తుల కబ్జాలపై ఎమ్మెల్యే స్పందించాలి

**కోదాడ టౌన్, మే 08 (ప్రజా జ్యోతి):**

కోదాడ అసెంబ్లీ నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న ప్రభుత్వ ఆస్తుల కబ్జాలపై కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తక్షణమే స్పందించి ప్రజలకు జవాబు చెప్పాలని సామాజిక ఉద్యమకారుడు కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. శుక్రవారం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ పద్మావతి రెడ్డి వ్యవహార శైలి పోయినోడే మంచోడు అన్న సామెతను గుర్తుకు తెస్తున్నదని చెప్పారు. నియోజకవర్గంలోని అనేక గ్రామాలలో నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూములలో ఉన్న విలువైన మట్టిని టిప్పర్లతో తరలిస్తుంటే యువత అడ్డుకొని సాక్ష్యాలతో ఫిర్యాదు చేసినా ఎవరూ స్పందించట్లేదని చెప్పారు. పట్టణంలో, మండల కేంద్రాలల్లో జరుగుతున్న విలువైన భూముల, స్థలాల కబ్జాల వివరాలను యువత ఫిర్యాదు చేసినా, ప్రసార మాధ్యమాల్లో ప్రచురించినా ఎవరూ మాట్లాడట్లేదని అన్నారు. ప్రజలు సమాకూర్చిన ప్రభుత్వ బడ్జెట్ నుండి జీతభత్యాలు నెలనెలా ట్టంచునుగా తీసుకొనే ఎమ్మెల్యేకు బాధ్యతగా ప్రజలకు చెందిన ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన నైతిక బాధ్యత తనపై ఉన్నదనే సత్యం విద్యావంతురాలైన పద్మావతిరెడ్డికి తెలియక పోవడం పట్ల



విచారం వ్యక్తం చేసారు. డ్యూటీ చేయాల్సిన అధికారులు నిస్సంకోచంగా, బహిరంగంగా కబ్జాలకు పాల్పడుతున్న వారి వెనుక మాకంటే పెద్దవాళ్ళు ఉన్నారు, మేమేం చేయలేము అని చెప్తుండటం పట్ల విస్మయాన్ని వ్యక్తం చేసారు. అధికారుల కంటే పెద్దవారు అంటే ఎమ్మెల్యే అనేగా అర్థం వచ్చేది, కనుక ఎమ్మెల్యే తక్షణమే బాధ్యతతో స్పందించి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేసారు. లేని యెడల ఏరు దాటినాంక తెప్ప తగలేసినట్లు, గెలిచాను ఇక నాకు ప్రజలతో పనేంది అన్నట్లు ఎమ్మెల్యే వ్యవహరిస్తే కీలెరిగి వాత పెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

# జ్ఞాన సరస్వతి దేవి విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన

**స్వర్ణభారతి ట్రస్ట్ సేవలు అభినందనీయం**

**ఎంఈఓ సలీం షరీఫ్**



**కోదాడ టౌన్, మే 08 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న జ్ఞాన సరస్వతి దేవి విగ్రహ నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన కార్యక్రమాన్ని ట్రస్ట్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ మాట్లాడుతూ విద్యార్థులకు జ్ఞానాన్ని ప్రసాదించే చదువుల తల్లి విగ్రహాన్ని పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేయడం శుభపరిణామమని, స్వర్ణభారతి ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. ?ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ నీలా సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులలో ఆధ్యాత్మికతతో పాటు విద్యావ్యాప్తికి స్ఫూర్తినిచ్చేందుకు సరస్వతి దేవి విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల ప్రవీణ, రాజశేఖర్,ప్రధాన కార్యదర్శి ఓరుగంటి కిట్టు, కొశాధికారి ఇరుకుళ్ళ చెన్నకేశవరావు,యదా సుధాకర్, సంధానకర్తలు వెంపటి వెంకటరమణ, పత్తి నరేందర్, గౌరవ సలహాదారులు, సరస్వతి విగ్రహ నిర్మాణం కమిటీ అధ్యక్షులు పందిరి సత్యనారాయణ , స్వర్ణ భారతి స్వయంసేవక్ సభ్యులు కొత్తూరు శ్రీనివాసరావు, దేవరశెట్టి శంకర్,మహంకాళి సత్యనారాయణ, యువజన విభాగం నాయకులు గుడుగుంట్ల సాయి,వెంపటి ప్రసాద్, బాగ్దాద్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సేవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా రాపోలు వీర మోహన్ జన్మదిన వేడుకలు

**కోదాడ టౌన్, మే 08 ( ప్రజా జ్యోతి):**

తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ జన్మదిన వేడుకలను కోదాడ పట్టణ పద్మశాలి సేవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గొర్రె రాజేష్ నేతృత్వంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్యవేదిక ఉపాధ్యక్షురాలు రుద్ర నాగలక్ష్మి నివాసంలో వీర మోహన్ జన్మదినం పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ చేనేత ఉద్యమానికి వీర మోహన్ అందిస్తున్న సేవలను కొనియాడారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం, పద్మశాలి జాతి గౌరవాన్ని పెంపొందించడం కోసం ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో నక్క చంద్రం, కొంగరి నరసింహారావు, చిట్టిప్రోలు గిరి ప్రసాద్, చేరుపల్లి మట్టయ్య, నక్క గోపి, కొంగరి మాధవి, చిట్టిప్రోలు లక్ష్మీకాంతం, రుద్ర సావిత్రి తదితరులు పాల్గొని వీర మోహన్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# అంబేద్కర్ భవన్‌కు మంచినీటి వరం

**జిల్లా కలెక్టర్ సహకారంతో బోర్ ఏర్పాటు చేసిన అధికారులు**

**కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్, యువజన సంఘం నాయకులు**

**తుంగతుర్తి, మే 8,(ప్రజా జ్యోతి):**

తుంగతుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సహకారంతో అధికారులు శుక్రవారం బోర్ వేయించారు. భవన్‌కు వచ్చే ప్రజలు, యువత, కార్యక్రమాలకు హాజరయ్యే వారికి తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ఈ చర్య ఎంతో ఉపయోగకరంగా మారిందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబా తో పాటు అంబేద్కర్ యువజన



సంఘం నాయకులు జిల్లా కలెక్టర్‌కు, సంబంధిత అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించిన అధికారుల సేవాభావాన్ని వారు అభినందించారు. అంబేద్కర్ భవన్ అభివృద్ధికి ఇలాంటి సహకారం కొనసాగాలని గ్రామ ప్రజలు కోరారు.

# కామ్రేడ్ మారోజు వీరన్న సిద్ధాంతాల తోనే సబ్బండ వర్గాలకు రాజ్యాధికారం

**ఈనెల 27న వర్ధంతి సభను విజయవంతం చేయండి**

**సి పి యు ఎస్ ఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న**

**తుంగతుర్తి, మే 8,(ప్రజా జ్యోతి):**

కామ్రేడ్ మారోజు వీరన్న ఆలోచన సిద్ధాంతాలతోనే సబ్బండ కులాలకు రాజ్యాధికారం దక్కుతుందని సి పి యు ఎస్ ఐ పార్టీ దళిత బహుజన స్థానిక విముక్తి తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి కామ్రేడ్ దైద వెంకన్న అన్నారు. ఈనెల 16న కామ్రేడ్ మారోజు వీరన్న 27వ వర్ధంతి సభను పురస్కరించుకొని స్థానిక నాయకులతో కలిసి కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కామ్రేడ్ ధైర్య వెంకన్న ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పూలే, అంబేద్కర్, సాహు మహారాజ్, పెరియార్ ల వారసుడిగా నిలబడి కలబడిన వ్యక్తి కామ్రేడ్ మారోజు వీరన్న అన్నారు. తెలుగు రాష్ట్రాలలో దక్షిణాదితో పాటు ఎన్నో ప్రజా ఉద్యమాలు చేసి పీడిత ప్రజలకు అండగా నిలిచాడని అన్నారు. ఎప్పుడు సిద్ధాంతభజన కాదు... ముందు ఆచరణ ఆచరణే గీటురాయి,ఆచరణ సిద్ధాంతాన్ని పదును పెడుతుందని బోధించి ఉద్యమకారులను ముందుకు నడిపిన నాయకుడు వీరన్న అన్నారు. మారోజు వీరన్న మొదటి నుంచి స్పష్టమైన వైఖరితో వర్గీకరణ కోసమే సంపూర్ణ మద్దతును తెలుపుతూ ఉద్యమంలో భాగస్వాములు చేసినాడని తెలిపారు. ఆనాడు మారోజు వీరన్న మా తండాలో మా రాజ్యం మా గూడెంలో మా రాజమాని నినాదం ఇవ్వకపోతే ఇవాళ తండాలో ప్రత్యేక గ్రామపంచాయతీలుగా అయ్యేవి కావని అన్నారు. అన్ని కులాలకు రాజ్యాధికారం ఉండాలంటే మా వాడలో మా రాజ్యం ద్వారానే సిద్ధిస్తుందని ఇప్పటికైనా కుల జనాభా ధమాషా ప్రకారం పోరాడాలని మేము ఎంత మందిమో మాకు అంత వాటా కావాలని పిలుపునిస్తూ ఈనెల 16న జరిగే మారోజు వీరన్న 27వ వర్ధంతి సభకు జిల్లాలో ఉన్నటువంటి వీరన్న అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బయ్య వెంకన్న, కార్యవర్గ సభ్యులు మట్టపల్లి యాదన్న, బాలే వెంకట్, రాములు, మారోజు వీరన్న సహచరుడు పూసపెల్లి బిక్షంతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సందర్శించిన ప్రభుత్వ విప్‌లు, ఎమ్మెల్యేలు






రంగారెడ్డి జిల్లా ఆరుట్లలో నూతనంగా నిర్మించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను శుక్రవారం ప్రభుత్వ విప్‌లు, ఎమ్మెల్యేలు సందర్శించారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలో ఏర్పాటు చేసిన స్మార్ట్ క్లాస్‌రూమ్స్, ఆధునిక సైన్స్ మరియు కంప్యూటర్ ల్యాబ్స్, క్రీడా వసతులు, విద్యార్థులకు అందిస్తున్న నాణ్యమైన విద్యా సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించిన ప్రజాప్రతినిధులు వారి విద్యాభ్యాసం, భవిష్యత్ లక్ష్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఉత్తమ విద్యతో పాటు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, వారి భవిష్యత్తుకు బాటలు వేయడంలో తెలంగాణ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్‌లు, ఎమ్మెల్యేలు వేముల వీరేశం , బీర్ల ఐలయ్య , యెన్నం శ్రీనివాస్ రెడ్డి , విజయరామణారావు ,ఆది శ్రీనివాస్ , రామ్ చంద్రు నాయక్ , అద్దంకి దయాకర్ , బల్మూరి వెంకట్ , ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి , స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం ప్రారంభం

**ఆలేరు మే 8 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామంలో పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం ప్రజాపాలన ప్రగతి నివేదిక 99 రోజుల ప్రణాళిక లో భాగంగా శుక్రవారం గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్, పిఎసిఎస్ చైర్మన్ మొగుల గాని మల్లేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 35 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్స చేయడంతో పాటు లేదా దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశామన్నారు. వేసవికాలంలో పశు సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చెప్పారు. అనంతరం గడ్డి విత్తనాల



పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి చైతన్య, షారాజీపేట వైద్యాధికారి నవీన్ రెడ్డి, వి ఎల్ ఓ శ్రీనివాస్, నర్సింలు, సుధాకర్, కృష్ణ ,కుమారస్వామి ,వెంకటేష్, అనిల్ వేణు స్వామి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి, పిఎసిఎస్, ఎఫ్ సి ఐ ధాన్యం కొనుగోళ్ళలో వేగం పెంచాలి

**ఆలేరు మే 8 ప్రజా జ్యోతి**

ూా గ్రేడ్ ం ్యన్ని దీ గ్రేడ్ గా ట్రేడ్ చేసి దోపిడి చేస్తున్న మిల్లర్లు, చోద్యం చూస్తున్న ప్రభుత్వం సూదగాని సత్య రాజయ్య తెలంగాణ రైతు సంఘం ఆలేరు మండల కార్యదర్శి పిక్క గణేష్ రైతు సంఘం ఆలేరు మండల అధ్యక్షుడు వరి ధాన్యాన్ని కొనుగోలు లో వేగ వంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆలేరు మార్కెట్ యార్డు ముందు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక రైతులతో కలిసి నిరసన తెలిపి, ధర్నా చేయడమైనది, ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం ఆలేరు మండల కార్యదర్శి సూదగాని సత్య రాజయ్య మాట్లాడుతూ వరి కోతలు ప్రారంభం అయ్యి దాదాపు నెల రోజుల కాగా,నెల రోజుల నుండి ఐకెపి, పిఎసిఎస్, ఎఫ్ సి ఐ కేంద్రాలకు ధాన్యాన్ని తెచ్చి రైతులు పడిగాపులు పడుతున్న ప్రభుత్వం స్పందించడం లేదని, మిల్లర్లు ఏ గ్రేడ్ ధాన్యాన్ని తూకం వేసిన తర్వాత, మిల్లుకు పోయిన తరువాత బి గ్రేడ్ ట్రేడ్ చేసి లక్షలాది రూపాయలు రైతాంగం నుండి దోపిడిచేస్తున్నారని,వెంటనే ఈ దోపిడి ని అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే మార్కెట్ యార్డు లో కనీస వసతులు కల్పించడం లేదని,రైతులు వడ్లు ఆరబెట్టడానికి, టార్పాలిన్లు ఏర్పాటు చేయాలని,కల్లాలను సిమెంట్ తో ఏర్పాటు చేయాలని, రైతులకు మంచి నీటి వసతి కల్పించాలని, ఎండ వేడి కి వడ దెబ్బ తగలకుండా రైతులకు నీడ కోసం తాత్కాలిక నీడ వసతి కల్పించాలని, వర్షాలు పడితే నీరు నిలవకుండా కాలువలు, షెడ్ లకు దోనులు ఏర్పాటు చేయాలని, లారీలను తొందరగా దిగుమతి చేసి పంపించాలని , మే 15 వరకు పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తదనంతరం లారీలను తొందరగా పంపించాలని, మార్కెట్ లో కనీస వసతులు కల్పించాలని, తూకం వేసినప్పుడు ఏ గ్రేడ్ ధాన్యాన్ని ఏ గ్రేడ్ గానే. కొనుగోలు చేయాలని, తహసీల్దార్ కి వినతి పత్రం. ఇవ్వ నై నది .ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు దూపటి వెంకటేష్, మొరిగాడి రమేష్, కూలీ సంఘం నాయకులు జూకంటి పౌల్, సంగీ రాజు, ఘనగాని మల్లేశం, గ్యార అశోక్,సిద్ధులు, నంగునూరీ మల్లేష్, ఏసీరెడ్డి మణెమ్మ సింగిరెడ్డి అండాలు,గజ్జెల రాజమణి,భాగ్యమ్మ , సునీత, అనిత, లలిత,, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.



# కో ఆప్షన్ సభ్యులుగా ఎండీ సుజాయత్ అలీ కౌసర్

**భువనగిరి మే 8**



,(ప్రజాజ్యోతి)భువనగిరి ,మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యులుగా,ఏకగ్రీవంగా ఎన్నికైన ఎన్నికైన,ఎండీ సుజాయత్ అలీ కౌసర్ ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కో అప్షన్ సభ్యులు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి మరియు కౌన్సిలర్ లకు ప్రత్యేక ధన్యవా దములు తెలిపారు. 1995లో ఎన్ ఎస్ యు ఐ లో ప్రస్థానం ప్రారంభించి ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నట్లు, సేవలను కాంగ్రెస్ పార్టీ గుర్తించి కోఆప్షన్ నెంబర్ గా ఎంపిక చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అందరం కలిసి భువనగిరి పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు..

# దివ్యాంగులకు వ్యాపార నైతిక అభివృద్ధిపై శిక్షణ




నాంపల్లి, మే,08(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రం నందు దివ్యాంగులకు వ్యాపార నైతిక అభివృద్ధిపై శిక్షణ శిబిరం నిర్వహించారు. ఎస్బిఐ ఆర్‌ఎస్‌ఈటిఐ డైరెక్టర్ సిజియో రాయి ఆధ్వర్యంలో జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో దివ్యాంగులు స్వయం ఉపాధితో తమ కాళ్ళపై తాము నిలబడేలా అవగాహన కల్పించారు. సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ పూల శ్రీకాంత్, ఎనేబుల్ ఇండియా బ్లూ ఫౌండేషన్, దివ్యాంగుల రిసోర్స్ పర్సన్ మేదరి కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**కొండమల్లేపల్లి, మే 08(ప్రజాజ్యోతి):**

కొండమల్లేపల్లి మండలంలోని మున్నింఖాన్ గూడెం గ్రామానికి చెందిన దుండిగళ్ళ పద్మ వెంకటేశ్వర్లు దంపతుల కుమార్తె వివాహ మహోత్సవ కార్యక్రమం నేడు కొండమల్లేపల్లి, చిన్నఅడిశర్లపల్లి ధ్వని కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బాలు నాయక్ నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం ఆనందంగా, సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.అదేవిధంగా అజ్మాపురం గ్రామానికి చెందిన మారం రాణి కృష్ణయ్య దంపతుల కుమార్తె వివాహ వేడుకల్లో కూడా ఎమ్మెల్యే పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జామున మాధవ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వేమన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహా, సహకార సంఘం చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, డిండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వర్ రావు, ఈనాడు ప్రతినిధి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# జనగణన పారదర్శకంగా పకడ్బందీగా చేపట్టాలి

హాలియా,మే8(ప్రజా జ్యోతి)

మున్సిపాలిటీ పరిధిలో జనగణన ప్రక్రియను పారదర్శకంగా పకడ్బందీగా చేపట్టాలని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి కమీషనర్ కే.రవీందర్ రెడ్డి ఉద్యోగులకు సూచించారు. శుక్రవారం హాలియా మున్సిపల్ కార్యాలయంలో జనగణన ఫీల్డ్ ట్రైనర్లు ఎన్యుమరేటర్లతో చైర్మన్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే11 నుంచి జూన్ 9 వరకు చేపట్టే జనగణన ప్రక్రియను ప్రభుత్వం నిర్ణయించిన గడువులోగా పూర్తి చేయాలని, ఎక్కడ జాప్యం జరగకుండా చూడాలని డేటా సేకరణలో ప్రతి ఇంటిని సందర్శించి కచ్చితమైన సమాచారాన్ని సేకరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జనగణన ప్రాధాన్యాన్ని ప్రజలకు వివరించి ప్రజలు స్వచ్ఛందంగా సమాచారం తెలిపే విధంగా ప్రోత్సహించాలన్నారు.ఈ సందర్భంగా ఎన్యూమరేటర్లకు



జనగణన కిట్లను పంపిణీ చేశారు. జనగణను విజయవంతం చేసే దుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

## పశువుల గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం విజయవంతం



నాంపల్లి,మే,08(ప్రజాజ్యోతి):ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం నాంపల్లి మండలంలోని పెద్దాపురం గ్రామంలో పశువుల గర్భకోశ వ్యాధి చికిత్స శిభిరం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్స, చుడి పరీక్షలు, దూడలకు నట్టల నివారణతో పాటు జనరల్ హెల్త్ చెకప్ ఉచితంగా వైద్యం అందించారు. వేసవిలో పశువుల సంరక్షణ పై తీసుకుని జాగ్రత్తలపై మండల పశువైధ్యాధికారి డాక్టర్ మదన్ మోహన్ రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటేష్ గౌడ్, ఉపసర్పంచ్ రాంబాబు, పశు సంవర్ధక శాఖ సిబ్బంది, రైతులు వెంకన్న, గోపాలమిత్ర, నర్సింహా, సహాదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డిసిసిబి మాజీ చైర్మన్ మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



ఆలేరు మే 8 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక రహదారి బంగ్లాలో మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు వెంకటేష్, కౌన్సిలర్లు మౌనిక హరీష్, శివ, మాజీ కౌన్సిలర్ రాములు, నాయకులు శ్రీనివాస్ వెంకటేష్, శ్రావణ్ భరత్ ,అరవింద్, శివ ,హరికృష్ణ ,సత్తయ్య, ఫయాజ్ ,చంద్రశేఖర్ ,బాలరాజు, టింకు, ప్రశాంత్ ,గణేష్, కృష్ణ ,బాలరాజు ,సుజాత తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఐలయ్య చిత్రపటాలకు పాలాభిషేకం

ఆలేరు మే 8 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో దొమ్మర కులాన్ని గడవంశీయాగ పేరు మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి పొన్నం ప్రభాకర్, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్రపటాలకు శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కుల సభ్యులు కంసాని మహేష్, భాస్కర్, రాములు, మనమ్మ, సుజాత, కృష్ణ వెంకటేష్, జయంతి, చంద్రమౌళి ,నరసింహారావు, సుధాకర్ ,శంకర్, చందు ,సుశీల ,భారతమ్మ, అరుణ నాగమణి ,నీలమ్మ ,పార్వతి తదితరులు పాల్గొన్నారు.



## పశువుల గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం విజయవంతం

నార్కట్ పల్లి, మే 8 ( ప్రజా జ్యోతి ): ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా శుక్రవారం గ్రామంలో పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో పశువుల గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరము మరియు మేలు జాతి దూడల ప్రదర్శన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, గ్రామ పెద్దలు రేగటి గోపాల్ రెడ్డి, మరియు దేవస్థాన మాజీ చైర్మన్ రేగటి రాజశేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ ఆమనగంటి జలంధర్ రెడ్డి, దేవస్థాన చైర్మన్ వారల రమేష్, మండల పశుసంవర్ధక శాఖ అధికారి రవి నాయక్ తో కలిసి ప్రారంభించారు. ప్రజా పాలనలో భాగంగా గ్రామంలోని పశువులకి గర్భాశయమును పరిశీలించి, ఎదకు రాని పశువులను గుర్తించి ఎదకు వచ్చే విధంగా మరియు గర్వకోశ వ్యాధులను గుర్తించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ



కార్యక్రమంలో వార్డు సభ్యులు రేగట్టే లక్ష్మమ్మ, నర్సిరెడ్డి, ఖమ్మంపాటి వెంకటయ్య, ప్రియాంక నరేష్ రెడ్డి, దాసోజు బిందు కోటి, పిట్టల నాగన్న, చీర లింగయ్య, తుమ్మల దేవి రెడ్డి, మల్ల నరసింహ, బోడ నరసింహ, మండల పశుసంవర్ధక అధికారులు భార్గవ్, రియాక్, యాదయ్య, సూపర్వైజర్ సాయి, గోపాలమిత్ర భాస్కర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హౌస్ లిస్టింగ్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండకుండా చూడాలి

ఆలేరు మే 8 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీకి సంబంధించి హౌస్ లిస్టింగ్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండకుండా మావాడు ఆఫీసర్లు సహకరిస్తారని హౌస్ లిస్టింగ్ మరియు హౌస్ సెన్సెస్ విషయంలో ఎన్ని మారేటర్లకు , సూపర్వైజర్లకు పూర్తి సహకారం అందిస్తామని ఆలేరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనాభా ఘననకు సంబంధించిన సన్నాహక సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికి హాజరై మాట్లాడుతూ జనాభా గణన ఎంతో



ప్రాముఖ్యమైందని ఎన్ని మారేటర్లను కోరారు. ఈ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా మమ్మల్ని సంప్రదించాలని కోరారు, మాస్టర్ ట్రైనర్లు దూడల వెంకటేష్, తిరుపతి రెడ్డిలు మాట్లాడుతూ రాబోయే మూడు రోజులు మాత్రమే సెల్ఫ్ ఎన్యుమరేషన్ కి అవకాశం ఉందని సెల్ఫ్ ఎన్ని మారేషన్ ద్వారా కచ్చితంగా సమాచారం సేకరించబడుతుందని అందువల్ల ప్రజలందరూ సెల్ఫు ఏనుమరేషన్ చేసుకోనేలా వార్డు ఆఫీసర్లను తమ తమ వార్డుల్లో అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జగన్మోహన్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అనేక లాభాలు .. అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ రాజశేఖర్

ఆలేరు మే 8 ప్రజా జ్యోతి

సౌర విద్యుత్ ప్లాంటు ఏర్పాటుతో అనేక లాభాలు ఉన్నాయని అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ రాజశేఖర్ అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గొలనుకొండ రైతు వేదికలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా విద్యుత్ శాఖ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏ డి ఈ రాజశేఖర్, ఏ ఈ మిట్ట వెంకటేష్ హాజరై మాట్లాడుతూ పీఎం కోసం పథకం గురించి వివరిస్తూ సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవడానికి రైతులకు ప్రభుత్వం రాయితీని అందిస్తుందని అన్నారు. వ్యవసాయ క్షేత్రంలో పౌర విద్యుత్ వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించారు. యాంత్రికరణలో భాగంగా అవసరం ఉన్న యంత్ర పరికరాల కోసం దరఖాస్తు చేసుకోవాలని రైతులకు సూచనలు ఇచ్చారు. ప్రకృతిలో సహజ సిద్ధంగా లభించే సౌరశక్తి ద్వారా విద్యుత్ ఉత్పత్తికి కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు తగిన ప్రోత్సాహకాలు అందిస్తుందన్నారు. విద్యుత్ ఉత్పత్తికి ప్రస్తుతం ఉపయోగిస్తున్న సాంప్రదాయ వనరుల వినియోగాన్ని నియంతించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చు



అన్నారు ఒక కిలో వాటుకు 30000 వేలు రెండు కిలో వాటుకు 60000 మూడు కిలో వాటుకు 78,000 వేల వరకు సబ్సిడీ అందిస్తుందన్నారు. తెలుగు 360 విద్యుత్ యూనిట్లకు నెలసరి వినియోగం తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేందర్, షాకిర, ఉప సర్పంచ్ యాదగిరి, విద్యుత్ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# మిర్యాలగూడ మున్సిపాలిటీలో అస్తవ్యస్త పాలన

## బకాయిల వసూలల్లో, రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం...

## ఇష్టారాజ్యంగా ఉద్యోగుల పనితీరు

## ఏసిబి దాడుల్లో బయటపడ్డ బాగోతం

**మిర్యాలగూడ, మే 08,( ప్రజాజ్యోతి ):**


నల్గొండ జిల్లా మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయనే విశ్వసనీయ సమాచారంతో గురువారం నుండి శుక్రవారం వరకు రెండు రోజులపాటు నల్లగొండ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) డి.ఎస్.పి జగదీష్ చందర్ ఆధ్వర్యంలో జరిగిన సోదాలు పూర్తిఅయ్యాయి. శుక్రవారం సౌత్ జోన్ ఏసీబీ జాయింట్ డైరెక్టర్ పేరిట సోదాల వివరాలను వెల్లడించారు. వివరాలు ఇలా ఉన్నాయి.పన్నుల వసూళ్లలో భారీ లోటు ఉన్నట్టు గుర్తించారు 2025-26 సంవత్సరానికి మొత్తం పన్ను అంచనా రూ.24.86 కోట్లు,కానీ వసూలైనది కేవలం రూ.9.17 కోట్లు మాత్రమే,అంటే రూ.15.68 కోట్లు బకాయిగా మిగిలాయి.దీనివల్ల ప్రభుత్వానికి భారీ ఆదాయ నష్టం జరిగింది.షాపుల పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం కనిపించింది.2025-26లో మున్సిపాలిటీలో 1,756 షాపులు ఉండగా పన్ను అంచనా రూ.43.3 లక్షలు,కానీ వసూలైనది రూ.28.35 లక్షలు మాత్రమే,ఇంకా రూ.14.95 లక్షలు బకాయిగా ఉన్నాయి.2026-27లో 1,783 షాపులకు రూ.36.18 లక్షలు అంచనా వేయగా, కేవలం రూ.15.01 లక్షలు మాత్రమేవసూలయ్యాయి,రూ.21.17 లక్షలు బకాయిగా ఉన్నాయి.అనధికార నిర్మాణాలపై చర్యల తీసుకోవడంలో లోపాలు గుర్తించారు. 2025-26లో మొత్తం 54 ఫిర్యాదులువచ్చాయిచాలా కేసుల్లో నోటీసులు ఇచ్చినా, గడువు ముగిసినా తదుపరి చర్యలు తీసుకోలేదని గుర్తించారు.డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న తనిఖీల సమయంలో అనుమతి లేకుండా గైర్హాజరు కావడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.పెన్షన్, జనన-మరణధృవపత్రాల జారీలో ఆలస్యం జరుగుతుందని గుర్తించారు.116 జనన దరఖాస్తులు, 1 మరణ దరఖాస్తు 7 రోజుల గడువు దాటినా పెండింగ్‌లో ఉన్నతెలు గుర్తించారు.పోర్టల్‌లో ఎంట్రీలు లేక 1,820 పెన్షన్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు గుర్తించామన్నారు.టౌన్ ప్లానింగ్ రెవెన్యూ 2024-25లో రూ.3.29 కోట్లు ఉంటే 2025-26లో రూ.3.05 కోట్లకు పడిపోయింది.మ్యూటేషన్ దరఖాస్తుల్లోనూ భారీ పెండెన్సీటీ ఉంది.2025-26లో 86 దరఖాస్తుల్లో 61 పెండింగ్‌లో ఉన్నాయి.2026-27లో 34 అనుమతులు ఇచ్చినట్లు చూపినా, అసలు 18 దరఖాస్తులే వచ్చినట్లు రికార్డుల్లో ఉండటం గమనార్హం.రికార్డుల నిర్వహణలో కూడా తీవ్ర నిర్లక్ష్యం కనిపించింది.బిల్డింగ్ పర్మిషన్, లేఅవుట్, ఎన్‌క్రోచ్‌మెంట్ రిజిస్టర్లు సరిగా నిర్వహించలేదు.కొన్ని రిజిస్టర్లపై అధికారుల సంతకాలు కూడా లేకపోవడం నిర్లక్ష్యానికి పరాకాష్టగా పేర్కొంటున్నారు.21 రోజుల గడువు దాటినా బిల్డింగ్ పర్మిషన్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.అనధికార నిర్మాణాలపై వచ్చిన 54 ఫిర్యాదులు చర్యల్లేకుండానే ఉండిపోయాయి నట్లు గుర్తింపు.ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు 4,638 పెండింగ్‌లో ఉండగా, సుమారు రూ.15 కోట్లు వసూలు కాకుండా ఉన్నాయి.కార్యాలయంలో క్యాష్ రిజిస్టర్ నిర్వహణ కూడా లేదు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాలపై కూడా అనుమానాలున్నాయి. హాజరు రిజిస్టర్‌లో కొందరు ఉద్యోగులు గైర్హాజరైనట్లు ఉన్నప్పటికీ, పూర్తి నెల జీతాలు తీసుకున్నట్లు రికార్డులుచూపుతున్నాయి.మున్సిపల్ వాహనాల వినియోగానికి ఇందన వినియెగానికి నెలకు సుమారు 19.33 లక్షలు ఖర్చు చేస్తున్నప్పటి ఎలాంటి రికార్డ్స్ లు గానీ, సంబంధించిన లాగ్‌బుక్స్





నిర్వహించట్లేదని గుర్తించినట్లు తెలిపారు. ఈ అంశాలపై ప్రభుత్వానికి నివేదిక సమర్పించి, సంబంధిత మున్సిపల్ అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని సిఫారసు చేస్తామని వెల్లడించారు.

ఈ దాడులపై మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ మాట్లాడుతూ సాధారణ తనిఖీల్లో భాగంగానే ఏసీబీ అధికారులు సోదాలు చేశారని, గత రెండు దశాబ్దాలుగా ఉన్న బకాయిలపై గుర్తించారని, తాను బాధ్యతలు తీసుకున్న నాటి నుండి కార్యాలయ నిర్వహణ గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నానని, ఎక్కడ అవినీతి జరిగినట్టు బయటపడలేదని తెలిపారు.



# గొండ్రియల పిఏసిఎస్ చైర్పర్సన్ గా బాధ్యతలు తీసుకున్న నెల్లూరి ఉషారాణి



అనంతగిరి, మే 08( ప్రజాజ్యోతి): ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాలకు కాల పరిమితి పూర్తయిందని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించిన సంగతి తెలిసినదే. రాష్ట్రంలో పాలకవర్గాల పునరుద్ధీకరణ ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాలలో పాత పాలకవర్గాలనే నియమిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీచేసింది.ఈ ఉత్తర్వులు ప్రకారం గొండ్రియాల ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘము నందు చైర్ పర్సన్ గా నెల్లూరి ఉషారాణి, డైరెక్టర్లు బాధ్యతలు స్వీకరించనైనది. సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మీ అందరి నాయకత్వంలో రైతులకు, గ్రామ అభివృద్ధికి మరింత సేవ చేసి సంఘం మరింత అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కలకొండ లచ్చయ్య, డైరెక్టర్లు నాగయ్య, నరసింహారావు, కొండలు, వెంకటప్పయ్య, పూర్ణయ్య, వైస్ సర్పంచి బండ్ల రమేష్, మాజీ ఎంపీటీసీ మన్నెం కృష్ణవేణి హరీష్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎడ్లపల్లి రామారావు, తిరుమలరావు, పిఏసిఎస్ సిబ్బంది, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీశ్‌రావుపై కాంగ్రెస్ నేతల మండిపాటు



**కోదాడ టౌన్, మే 08 (ప్రజా జ్యోతి):**

మాజీ హరీశ్‌రావు తీరు "దొంగే దొంగ" అన్న చందంగా ఉందని కాంగ్రెస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలపై హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలను లెఫ్ట్ కెనాల్ మాజీ చైర్మన్ టీపిసిసి డెలికేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజల్లో గందరగోళం సృష్టించేలా అసత్య ఆరోపణలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన నాయకులు వ్యక్తిగత విమర్శలకు దిగడం తగదన్నారు. ప్రజలు అన్నింటిని గమనిస్తున్నారని, వాస్తవాలు తెలుసుకునే స్థాయిలో ఉన్నారని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు చేసిన సేవల గురించి చెప్పకుండా ఇప్పుడు ఆరోపణల రాజకీయాలకు పాల్పడటం సరైంది కాదన్నారు.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పద్మావతి రెడ్డి ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న నాయకులని, వారి ప్రతిష్టను దెబ్బతీసేలా మాట్లాడటం దురుద్దేశపూరితమని అన్నారు. రాజకీయ పబ్బం గడుపుకునేందుకే హరీశ్‌రావు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు.

# నిరుపేద ఆర్యవైశ్య వృద్ధులకు చేయూత



**హాలియా,మే8(ప్రజా జ్యోతి)**

పట్టణంలోని నిరుపేద ఆర్యవైశ్య వృద్ధులకు హాలియా క్లబ్ సభ్యులు మేమున్నాం అంటూ ముందుకు వచ్చి తమ వంతు సాయం అందిస్తున్నారు. శుక్రవారం హాలియా క్లబ్ అధ్యక్షుడు పొట్టుముత్తు వెంకటేష్ ఆధ్వర్యంలో అనుముల గ్రామంలో ఆర్యవైశ్య వృద్ధులకు బచ్చు వెంకన్న బియ్యము నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ ఆర్యవైశ్య వృద్ధులకు హాలియా క్లబ్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. పట్టణ పరిధిలో నిరుపేద వృద్ధులు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే తమ వంతు ఆర్థిక సాయం అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో నాగరాజు,మహేష్, రవీందర్,గందే మహేష్, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పీఏసీఎస్ బాధ్యతలు చేపట్టిన అందెల లింగం యాదవ్



**భూదాన్ పోచంపల్లి, మే 8 (ప్రజాజ్యోతి)**

రాష్ట్ర న్యాయస్థానం ఆదేశాల మేరకు మండలంలోని జూలూరు పీఏసీఎస్ చైర్మన్‌గా అందెల లింగం యాదవ్ శుక్రవారం తిరిగి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నాయకులు, రైతులు ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వడ్ల కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైస్ మిల్లు యజమానులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డైరెక్టర్లు పాముకుంట్ల కిషన్, పెంటయ్య, దుర్గం శ్రీశైలం, సీఈఓ రెబ్బాస్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 15 వరకు జిల్లాలో ఎలాంటి తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి

**తాగునీటి సరఫరా ఇంజనీరింగ్ అధికారులందరూ క్షేత్రస్థాయిలోనే ఉండాలి**

**తాగునీటి విషయంలో ప్రజలకు పూర్తి భరోసా కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశం**





నల్గొండ మే 08(ప్రజాజ్యోతి ప్రతినిధి): రానున్న జులై 15 వరకు



జిల్లాలో ఎలాంటి తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అయన ఉదయాదిత్య భవన్లో జిల్లాలోని తాగునీటి పరిస్థితిపై సమీక్ష తాగునీటి సరఫరా ఇంజనీరింగ్ అధికారులతో నిర్వహించారు. ఎక్కడైనా తాగునీటి సమస్య వస్తే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని, సమస్యను అక్కడికక్కడే పరిష్కరించాలని పరిష్కారం కాకుంటే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. తాగునీటి విషయంలో పూర్తి భరోసాను ప్రజలకు కల్పించాల్సిన బాధ్యత మిషన్ భగీరథ అధికారులపై ఉందని ఆయన అన్నారు. ఎక్కడ తాగునీరు వృధా కాకూడదని, ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకునేలా చూడాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా బల్క్ సరఫరా లో సమస్యలు, అలాగే రిపేరీలు ఉన్నట్లయితే వెంటనే సమస్యలు పరిష్కరించాలని, తాగునీటిని పూర్తిస్థాయిలో పరీక్ష నిర్వహించిన తర్వాతే సరఫరా చేయాలని, ఇందుకు గాను ప్రతి మున్సిపాలిటీకి తాగు నీటి టెస్టింగ్ కిట్లను ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఏ ఈ లు గ్రామాలలో సర్పంచులతో అనుసంధానంలో ఉండి ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని చెప్పారు. ఎక్కడైనా చిన్న చిన్న లీకేజీలు లేదా మరమ్మతులు ఏర్పడితే వెంటనే అరికట్టాలని, పెద్ద సమస్యలు వస్తే తమ దృష్టికి తేవాలన్నారు. తాగునీటి పై పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు తక్షణం స్పందించి చర్యలు తీసుకోవడంతో పాటు, వివరణలు ఇవ్వాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా పత్రికల్లో వచ్చిన వార్తలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులతో సమీక్షించి అందు గల కారణాలను తెలుసుకున్నారు. మిషన్ భగీరథ ఎస్ ఈ నాగేశ్వరరావు మాట్లాడుతూ వేసవిలో తాగునీటి సమస్య రాకుండా ఇంజనీరింగ్ అధికారులు చూడాలని, ఎక్కడైనా సమస్యలు వస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని గ్రిడ్ వాటర్ రాకపోతే అద్దె బోర్ల ద్వారా లేదా ఇతర మార్గాల ద్వారా తాగునీరు అందించాలని చెప్పారు. ప్రజారోగ్య ఎస్ ఈ వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఈ ఈ శాంత కుమారి, జిల్లా పంచాయతీ అధికారి శంకర్ నాయక్, మిషన్ భగీరత ఈ ఈ లు, డి ఈ లు, ఏ ఈ లు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# కొండమల్లేపల్లి పంచాయితీలో విజిలెన్స్ అధికారుల తనిఖీలు

**పశువుల సంత వ్యవహారంలో వెలుగులోకి కొత్త విషయాలు**

**పశువుల సంత కాంట్రాక్టుపై రికార్డుల పరిశీలన**

**ఫేక్ చలాన్ల ఆరోపణలపై అధికారుల దృష్టి**

**కొండమల్లేపల్లి,మే 8, (ప్రజా జ్యోతి):**

కొండమల్లేపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో శుక్రవారం జిల్లా విజిలెన్స్ అధికారులు పలు రికార్డులను తనిఖీ చేసినట్లు సమాచారం. ముఖ్యంగా పశువుల సంత కాంట్రాక్టుకు సంబంధించిన పత్రాలను అధికారులు పరిశీలించినట్లు తెలిసింది. వివరాల ప్రకారం, గత కాంట్రాక్టర్ 2016 సంవత్సరం నుండి 2026 మార్చి వరకు దాదాపు పదేళ్ల పాటు పశువుల సంత కాంట్రాక్టును నిర్వహించినట్లు సమాచారం. ఇటీవల మార్చి 25న నిర్వహించిన నూతన వేలంలో కల్వకుర్తికి చెందిన కాంట్రాక్టర్ సుమారు రూ.4 కోట్లకు కాంట్రాక్టును దక్కించుకున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా, పాత కాంట్రాక్టర్ పదేళ్లుగా పశువుల సంత కాంట్రాక్టును ఏకధాటిగా నిర్వహిస్తూ గ్రామ పంచాయితీ ఆదాయానికి నష్టం కలిగించాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా, గత సంవత్సరానికి సంబంధించిన వేలం డబ్బుల చెల్లింపుల్లో ఫేక్ చలాన్లు సమర్పించాడని ఆరోపణలు రావడంతో పలువురు సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ద్వారా ఫిర్యాదులు చేసినట్లు సమాచారం. ఈ ఫిర్యాదుల నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతో విజిలెన్స్ అధికారులు కొండమల్లేపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించి, పశువుల సంత కాంట్రాక్టుకు సంబంధించిన రికార్డులను పరిశీలించినట్లు తెలిసింది. తనిఖీల అనంతరం సిద్ధం చేసిన నివేదికను పై అధికారులకు సమర్పించిన తర్వాత తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.



# కులదురహంకారం తో యవన్ ను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

## కెవిపిఎస్ రాష్ట్ర కమిటి సభ్యుడు రెముడాల పరుశురాములు

**మిర్యాలగూడ, మే 08,( ప్రజాజ్యోతి ):**



హైదరాబాద్ నగర నడిబొడ్డున గురువారం రాత్రి యవన్ అనే యువకుడు కులాంతర ప్రేమలో ఉన్నందుకు యువతీ సోదరులు, బంధువులు ప్లాన్ ప్రకారం క్రూర హత్య చేశారని తక్షణమే ఆ హంతకులను కఠినంగా శిక్షించాలని కేవిపిఎస్ మిర్యాలగూడ కమిటి రాష్ట్ర పోలీసు ఉన్నాతధికారులను డిమాండ్ చేసింది. శుక్రవారం కెవిపిఎస్ రాష్ట్ర కమిటి సభ్యుడు రెముడాల పరుశురాములు మాట్లాడుతూ ప్రేమించాడనే కారణంతో హత్య చేయడం శోచనీయమన్నారు. హిందూ సమ్మేళనాలు నిర్వహిస్తున్న ఆర్ ఎస్ ఎస్ ఈ హత్య ను ఎందుకు ఖండించట్లేద న్నారు. హిందువులు ప్రియబంధువులు అయితే ఎందుకు ఈ హత్య జరిగిందనీ ప్రశ్నించారు. రాష్ట్రం లో ఇప్పటి వరకు సుమారు 150 కుల దురహంకార హత్యలుజరిగాయన్నారు ఇప్పటికైనా కులాంతర వివాహిత రక్షణ చట్టం చేయాలనీ డిమాండ్ చేశారు. యవన్ ను హత్య చేసిన దుండగులను పోలీసులు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. యవన్ కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# పాడి రైతులకు అండగా పశుసంవర్థక శాఖ



**చౌటుప్పల్, మే 8 ( ప్రజాజ్యోతి ):**

మండల పరిధిలోని జైకేసారం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పశువుల పునరుత్పత్తి ఉత్పాదకత శిబిరం (క్యాటిల్ ఫెర్టిలిటీ క్యాంప్) నిర్వహించారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, గ్రామ సర్పంచ్ సమ్మిరెడ్డి భారతమ్మ జనార్దన్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య లు ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారులు ఆవులు, గేదెలకు గర్భకోశ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. దూడల ఆరోగ్య పరిరక్షణ, సంరక్షణపై రైతులకు అవగాహన కల్పిస్తూ 'కాఫ్ ర్యాలీ' నిర్వహించారు. అలాగే నట్టల నివారణ మందులు వేసి, పాడి పరిశ్రమను లాభసాటిగా మార్చేందుకు రైతులకు 75 శాతం సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు అందజేశారు. వేసవి కాలంలో పశువులకు తగిన నీరు, మేత అందించడంతో పాటు ఎండ తీవ్రత నుంచి రక్షించే చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో మిల్క్ సొసైటీ చైర్మన్ దిల్లీ శేఖర్ రెడ్డి, ఉపసర్పంచ్ బోదాసు స్వాతి వెంకటేష్, పశువైద్యాధికారులు డాక్టర్ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ పృథ్వీరాజ్, వార్డు సభ్యులు భిమిడి రజిత సందీప్, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మహా జ్ఞాని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి. ఎమ్మెల్యే

**నాగారం ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి.**

భవిష్యత్ కాలంలో జరిగే సంఘటనలు ముందే పసిగట్టిన మహా జ్ఞాని శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి అని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. శుక్రవారం నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 31 వార్షికోత్సవానీ కీ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయాన్ని నిర్మించి పూజలు నిర్వహించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. భవిష్యత్ వాణిని తెలుసుకొని ప్రపంచానికి ముందే చాటి చెప్పిన గొప్ప జ్ఞాని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తోడుసు లింగయ్య జిల్లా నాయకులు సుంకరీ జనార్ధన్ సర్పంచులు ఆకుల బుచ్చిబాబు వడ్డే వెంకన్న నాయకులు బయ్యం వెంకన్న యలమకంటి సోమయ్య ఇంద్రసేనారెడ్డి శేఖర్ వెంకన్న ప్రతాప్ నరేష్ ఆలయ వ్యవస్థాపకులు మేడోజు ముత్తాచారి కార్యదర్శి విష్ణుమూర్తి ఆలయ కమిటీ చైర్మన్ పోతులూరాచారి ఉపాధ్యక్షులు బొల్లు వీరయ్య ఆకుల వెంకటయ్య కోశాధికారి ఆకుల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి మేడోజు రామ బ్రహ్మాచారి సహాయ కార్యదర్శి మేడోజు ఆంజనేయులు బానోజు పోతులూరచారి మామిడి సత్యనారాయణ బాణాల నారాయణ చారి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ రాక్షస పాలనకు వంత పాడుతున్న బిజెపి

**మోత్కూరు, మే 8 (ప్రజా జ్యోతి):**


రాష్ట్రంలో ప్రజా పాలన అంటూ రాక్షస పాలన సాగిస్తున్న కాంగ్రెస్ పాలనకు బిజెపి వంత పాడుతుందని టి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మోత్కూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వరంగల్ రైతు సభలో మాట్లాడిన కేటీఆర్ పైన కేసులు పెట్టడం, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ పై బిజెపి నాయకులు దాడి చేయడం హేయమైన చర్యలని అన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మీలాగా కేసులు పెట్టాలంటే మీరొక్కరు కుడా బయట తిరిగేవారు కాదన్నారు. కేంద్రమంత్రి హోదాలో ఉండి డ్రగ్స్ పై మాట్లాడటం సిగ్గు చేటన్నారు. బండి సంజయ్ కేంద్రమంత్రి హోదాలోఉండి చిల్లర మాటలు మాట్లాడటం మానుకోవాలన్నారు. మీరే తప్పు మాట్లాడి దాన్ని ఖండించిన దానికి మాపై దాడులు చేయడం భావ్యం కాదన్నారు. ఈ సమావేశాలు మార్కెట్ కమిటీ మాజీ చేర్మెన్ కొణతం యాకుబ్ రెడ్డి, మోత్కూర్ మండల, మున్సిపాలిటీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, జంగ శ్రీను, అడ్డగూడూర్ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, రైతు బందు మాజీ అధ్యక్షులు కొండా సోంమల్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, జిల్లా ఎస్సీ, ఎస్టీ మానీటరింగ్ సభ్యులు దాసరి తిరుమలేష్, బి ఆర్ ఎస్ బి సి విభాగం మండల అధ్యక్షులు పానుగుల్ల విష్ణుమూర్తి, నాయకులు మద్రి అనిల్, కూరెళ్ల పరమేష్, పొన్నెబోయిన మచ్చగిరి, సదువాసి రాజు పాల్గొన్నారు.



# వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద అలసత్వాన్ని విడాలి

## సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బూడిద సురేష్

మర్రిగూడ,మే 08(ప్రజాజ్యోతి ):మర్రిగూడ మండలంలోని ఖుదాభాక్ష్ పల్లి గ్రామంలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడగా ధాన్యాన్ని మ్యాచర్ చేసి వారం రోజులు గడుస్తున్న ఇప్పటి వరకు లేబర్ ఆదుబాటులో లేరు అనే కారణం తో ధాన్యం తరలించడం లేదని వాళ్లు వివరించారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించి దాదాపు నెల రోజులు గడుస్తున్న ఇప్పటివరకు 10 లారీల ధాన్యాన్ని మాత్రమే తరలించడం జరిగిందని కొనుగోలు కేంద్రాల్లో రైతులు తన ధాన్యాన్ని ఎండబెట్టి సమయంలో వారికి మంచి నీళ్లు గాని టెంట్లు గానీ ఇలా ఇతర సౌకర్యాలు కల్పించడంలో కూడా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని,నిర్లక్ష్యాన్ని వీడి రైతులు తన ధాన్యాన్ని అమ్ముకునే సందర్భంలో వారికి సంబంధించినటువంటి బస్తాలు ఇతర సామాగ్రి కూడా ప్రభుత్వమే అందించాలని సిసిఐ కేంద్రం నుంచి ఎప్పటికప్పుడు మ్యాచర్ వచ్చిన ధాన్యాన్ని తరలించాలని ఆకాలంగా వచ్చే వర్షాల నుండి రైతులను నష్టపోకుండా చూడాలని వారన్నారు. వరి ధాన్యాన్ని తరలించడానికి కావలసిన లేబర్ తక్కువ ఉండటం వల్ల ఒక రోజులో రెండు లారీలు మాత్రమే సవరించడంతో మిగతా రైతులు నెలలకొద్దీ సీసీఐ కొనుగోలు కేంద్రం వద్దనే పడిగాపుల కాయవలసిన పరిస్థితులు ఉంటున్నాయని ఇలాంటి పరిస్థితులు ఇబ్బందులు రైతులకు కలగకుండా తక్షణమే లేబర్ సంఖ్యను పెంచి ధాన్యాన్ని త్వరగా తరలించాలని తరుగు పేరుతో అదనంగా రైతు ధాన్యాన్ని ఒక్క కిలో తీసుకోవడాన్ని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల మాజీ మండల కార్యదర్శి కళ్లెం యాదగిరి రెడ్డి, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఇస్కిల్ల మహేందర్, ఏఐవైఎఫ్ మండల అసిస్టెంట్ సెక్రటరీ పొట్ట అశోక్, సిపిఐ గ్రామ అసిస్టెంట్ సెక్రటరీ యాట యాదగిరి, సీనియర్ నాయకులు యరాజల మహేందర్,పొట్ట గిరి, గోల్కొండ సత్తయ్య, మైలారపు గిరీష్,ఐతగోని జంగయ్య, సిరగొని వెంకటేష్ రైతులు తదితరులు పాల్గోన్నారు.



# అనుమానమే ఆవేశంగా మారింది

## ప్రేమించిన భార్యను కత్తితో పొడిచి హత్య

## కోదాడలో దారుణం.. పోలీస్ స్టేషన్ కౌన్సిలింగ్ తర్వాతే రక్తపాతం

**కోదాడ టౌన్, మే 08 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలో ప్రేమ వివాహంతో ప్రారంభమైన దాంపత్య జీవితం అనుమానాల అగ్నిలో దారుణంగా ముగిసింది. భార్యపై అక్రమ సంబంధం ఉందన్న అనుమానంతో ఆమెను కత్తితో విచక్షణారహితంగా పొడిచి హత్య చేసిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ కేసులో నిందితుడైన భర్తను పోలీసులు అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. కోదాడకు చెందిన మణిదీప్, శిరీషలు సుమారు ఆరు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి ఒక మగబిడ్డ కూడా ఉన్నాడు. ప్రారంభంలో సజావుగా సాగిన వీరి కాపురంలో తర్వాత విభేదాలు మొదలయ్యాయి. భార్యకు అక్రమ సంబంధం ఉందని మణిదీప్ అనుమానపడుతూ తరచూ మద్యం సేవించి ఆమెను మానసికంగా, శారీరకంగా వేధించేవాడని సమాచారం. దీంతో దంపతుల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. ఈ క్రమంలో బుధవారం మణిదీప్ తన భార్యను తిరిగి ఇంటికి పంపించాలని కోరుతూ కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించాడు. అదే రోజు కౌన్సిలింగ్‌కు శిరీష కూడా రానుందని తెలుసుకున్న అతడు, ముందుగానే దారుణానికి పథకం రచించినట్లు విచారణలో బయటపడింది. శిరీషను హత్య చేయాలనే ఉద్దేశంతో పదునైన కత్తిని వెంట తీసుకెళ్లి పోలీస్ స్టేషన్ బయట దాచిపెట్టినట్లు పోలీసులు తెలిపారు.కౌన్సిలింగ్ సమయంలో శిరీష తన భర్తతో ఇక కలిసి జీవించనని, అతనిపై కేసు నమోదు చేస్తానని స్పష్టం చేసినట్లు తెలిసింది. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన మణిదీప్, కౌన్సిలింగ్ ముగిసిన తర్వాత బయటకు వెళ్లిన శిరీషను వెంబడించాడు.రాత్రి సుమారు 8 గంటల సమయంలో కోదాడ



బస్‌స్టాండ్ ఎదుట జగ్గయ్యపేట ఆటో స్టాండ్ వద్ద శిరీష ఆటో ఎక్కుతున్న సమయంలో నిందితుడు ఒక్కసారిగా కత్తితో దాడికి దిగాడు. ఛాతి, భుజం సహా శరీరంలోని పలు భాగాల్లో విచక్షణారహితంగా పొడవడంతో ఆమె తీవ్ర రక్తస్రావానికి గురైంది. స్థానికులు అడ్డుకునేందుకు ప్రయత్నించినప్పటికీ నిందితుడు ఆగకుండా దాడి కొనసాగించినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. తీవ్ర గాయాలపాలైన శిరీషను వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. ఘటనతో ప్రాంతమంతా విషాదంలో మునిగిపోయింది. విచారణలో తన భార్యపై ఉన్న అనుమానాలే హత్యకు కారణమని మణిదీప్ అంగీకరించినట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం జ్యుడీషియల్ రిమాండ్ విధించినట్లు తెలిపారు.

# దంతూరులో పశు సంవర్ధక కార్యక్రమాలు



**భూదాన్ పోచంపల్లి, మే 8 (ప్రజాజ్యోతి)**

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా దంతూరు గ్రామంలో టీఎస్ఎల్‌డీఏ ఆధ్వర్యంలో పశుసంవర్ధక కార్యక్రమాలు నిర్వహించారు. పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స, దూడలకు నట్టల నివారణ మందులు, గడ్డి విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గోరుగంటి సువర్ణ రవీందర్, ఉపసర్పంచ్ బింగి పూజ శివప్రసాద్, పశువర్ధక శాఖ అధికారులు, పశువైద్య సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

# వేసవి సెలవుల్లో విద్యార్థులకు సమ్మర్ క్యాంపు

**నాంపల్లి, మే ,08(ప్రజా జ్యోతి)**

:మండలంలోని పెద్దాపురంలో తెలంగాణ మోడల్ స్కూల్‌లో పీఎం శ్రీ క్రింద 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థుల కోసం సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ శ్రీమతి జి. భాగ్యలక్ష్మి ప్రకటించారు.ఈ క్యాంప్‌లో విద్యార్థులకు డాన్స్, సంగీతం, పాటలు, చిత్రలేఖనం, క్రియేటివ్ యాక్టివిటీస్, అవుట్‌డోర్ మరియు ఇండోర్ గేమ్స్ వంటి పలు వినోదాత్మక మరియు విద్యాపరమైన కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి.విద్యార్థులలో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించబడుతున్నట్లు తెలిపారు.ఈ సమ్మర్ క్యాంప్ మే 11, 2026 నుండి మే 25, 2026 వరకు ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో నిర్వహించబడును.మండలంలోని అన్ని పాఠశాలల 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ కోరారు.

# రజక కార్పొరేషన్ చైర్మన్‌గా అజయ్ కుమార్ నియామకంపై హర్షం వ్యక్తం చేసిన గోలి మహేష్

చిట్యాల మే 08(ప్రజాజ్యోతి ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో సుమారు 9 లక్షల జనాభా ఉండి కూడా గత ప్రభుత్వాల కాలంలో సరైన గుర్తింపుకు నోచుకోని రజక సామాజిక వర్గానికి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సముచిత గౌరవం లభించిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి మహేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రజక సమాజం గర్వించేలా వాషర్ మాన్ కార్పొరేషన్ చైర్మన్‌గా దాసరి రాజు అజయ్ కుమార్‌ను నియమించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రజకుల ఆత్మగౌరవాన్ని పెంపొందించేలా ఈ నిర్ణయం తీసుకున్నందుకు గాను తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,బీసీ సంక్షేమ శాఖ మంత్రికి రజక జాతి తరపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య రజక సామాజిక వర్గ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



# యాదాద్రిలో జనగణన--2027 అవగాహన ర్యాలీ

భువనగిరి మే 08(ప్రజా జ్యోతి న్యూస్)

జిల్లాలో జనగణన--2027 మరియు స్వీయ గణనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని అదనపు కలెక్టర్ భాస్కరరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనగణన దేశ అభివృద్ధికి అత్యంత కీలకమైన ప్రక్రియ అని తెలిపారు. ప్రతి కుటుంబం సరైన సమాచారం అందించి జనగణన మరియు స్వీయ గణన కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి, సీపీఓ కార్యాలయ సిబ్బంది, సెన్సస్ అధికారులు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# పలు వివాహ వేడుకలకు హాజరైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల మే 08 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

చిట్యాల మండలంలోని శుక్రవారం నాడు పలు వివాహాలకు నకిరేకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ వేముల వీరేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన అర్రూరి నర్సింహా కుమారుడి వివాహానికి, పెద్దకాపర్తి గ్రామానికి చెందిన ఓర్సు రాజు కుమార్తె వివాహానికి అలాగే చిన్నకాపర్తి గ్రామానికి చెందిన దేశపాక మధు సోదరుడి వివాహ రిసెప్షన్‌కు, ఎలికట్టె గ్రామానికి చెందిన యాట నర్సింహా కుమారుడి వివాహానికి హాజరై వధూవరులను దీవించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, పట్టణ పార్టీ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, బొబ్బిలి రాంరెడ్డి, నాయకులు అంతటి నరసింహ గౌడ్,కాటం సత్తయ్య, కోనేటి కృష్ణ, కంభంపాటి సతీష్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



# వృధాను అరికట్టి ప్రతి నీటి బొట్టు ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి...! - ఎన్ ఎస్ పి డి ఇ గోపినాధ్

**మిర్యాలగూడ, మే 08,( ప్రజాజ్యోతి ):**

రైతులు నీటివృధాను నివారించి ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఎన్ఎస్పి 3 వ,డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. గోపినాధ్ కోరారు. శుక్రవారం ప్రజాపాలన పల్లె ప్రగతి 99రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ మండలం తక్కెళ్ళపాడు లో సమావేశం నిర్వహించారు. నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో రైతులను చైతన్య పర్చే కార్యక్రమం చేపట్టారు. సాగర్ ఎడమ కాల్వ, మూసి నది వృధా నీటిని మళ్లించే





కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు ప్రతిపాదనలు ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల సహకారంతో సిద్ధం చేసి ప్రభుత్వ ఆమోదం పొందాలని కోరారు. రానున్న ఖరీఫ్ సీజన్లో నాగార్జునసాగర్ జాలాశయంలో సంతృప్తికర నీటిమట్టం రాగానే ఎడమ కాల్వకు నీటివిడుదల సాధ్యమవుతుందని ఆయన అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకుడు, తక్కెళ్ళపాడు మాజీ సర్పంచ్ గుండు నరేందర్ గౌడ్ సూచించిన మూసి కాల్వ మరమ్మతులు, పూడిక తొలగించే పనులకు అంచనాలు సిద్ధం చేస్తామని 70 లక్షలు వరకు ఖర్చు అయ్యే అవకాశాలుంటాయని అంచనాలు సిద్ధం చేస్తామని ప్రభుత్వ ఆమోదం తీసుకు వస్తే పనులు పూర్తి చేస్తామని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జనార్ధన్ అన్నారు. అదేవిధంగా కాల్వపల్లి చెరువు జాలు కాలువ పనులు కూడ ప్రభుత్వ ఆమోదం తీసుకోవచ్చి పనులు చేయించుకోవాలని ఆయన కోరారు. ప్రతి రైతు ప్రతి బొట్టు సాగు నీటిని సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ వ్యవసాయ శాఖ ఇంచార్జి అసిస్టెంట్ డైరెక్టర్, ఎంఎఓ మేకల ఋష్యేంద్రమణి అన్నారు. ప్రత్యమ్నాయ పంటలపై దృష్టి సారించాలని రైతులను కోరారు. సమావేశంలో డిఇఇ శివ, ఎఇ బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# నాగమల్లయ్య భౌతిక కాయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే.



**నాగారం ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి.**

నాగారం మండల పరిధిలోని లక్ష్మపురం గ్రామానికి చెందిన డీలర్ అరుణోదయ రాష్ట్ర కమిటీ సభ్యుడు తడకమల్ల నాగ మల్లయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి గురువారం మృతిచెందగా విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గుడిపాటి నరసయ్య లు వేరు వేరు గా శుక్రవారం ఆయన కుటుంబాన్ని సందర్శించి భౌతిక పూలమాలవేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో తోడుసు లింగయ్య సుంకరీ జనార్ధన్ పానుగంటి నరసింహారెడ్డి వెంకట బిక్షం యలమ కంటి సోమయ్య బయ్యం వెంకన్న బిక్కి శ్రీను సర్పంచ్ రవీందర్ వెంకన్న ఉన్నారు.

# బంకాపురంలో పాడి పశు వులకు ఉచిత పరీక్షలు

**నిడమానూరు, మే08(ప్రజాజ్యోతి):**

తెలంగాణా ప్రజాపాలనలో భాగశీగా 99 రోజుల కార్యచరణలో భాగంగా శుక్రవారం నిడమానూరు మండల పశువైద్యాధికారి సుధాకర్ నాయక్ ,శ్రీదేవి లు మాట్లాడుతూ బంకాపురంలో 58 పశువులు ఎదకు రాని వాటిని గుర్తించి చికిత్స చేశారు . అదేవిధంగా 25 సూడి నిర్ధారణ పరీక్షలు చేశారు . దీంతో పాటు 25 లేగ దూడలకు నట్టల మందు పంపిణీ చేశారు. అదేవిధంగా లేగ దూడలకు సర్పంచి చేతుల మీదుగా బహుమతులు పంపిణి చేశారు. ప్రథమ బహుమతి కొప్పెర కాశమ్మ ,సాహివాల్ ఆవు దూడకి గెలుపోందారు. ఈ కార్యక్రమంలో సర్పంచి చిన్న వెంకటేశ్వర్లు , బూడిద రవి ,ఉప సర్పంచి , సిబ్బంది జిపిఎంలు జవ్వాజి బిక్షం, కొప్పెర నాగయ్య, ముదిరాజ్ సిబ్బంది చింతమళ్ల సరితలు, తదితరులు పాల్గొన్నారు .



# ఇంటర్ అడ్వాన్స్డ సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**భువనగిరి మే (ప్రజా జ్యోతి న్యూస్)**

జిల్లాలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం తన ఛాంబర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ నెల 13 నుంచి 21వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రథమ సంవత్సరంలో 3936 మంది, ద్వితీయ సంవత్సరంలో 1691 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతుండగా, మొత్తం 5627 మంది విద్యార్థుల కోసం జిల్లాలో 17 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రశ్నాపత్రాల



రవాణాలో భద్రతా చర్యలు కట్టుదిట్టంగా ఉండాలని, పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణలో అన్ని ప్రక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ బస్సులు, విద్యుత్, తాగునీరు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, సిట్టింగ్ స్క్వాడ్‌లు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ లక్ష్మీనారాయణ, ఇంటర్మీడియట్ జిల్లా అధికారి సురేష్, జిల్లా ట్రెజరీ అధికారి సంపూర్ణ, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అబ్జర్వర్ గా మందుల సూర్య కిరణ్

**మోత్కూరు, మే 8 (ప్రజా జ్యోతి):**

ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అబ్జర్వర్ గా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ కుమారుడు మందుల సూర్య కిరణ్ నియామకమయ్యారు. నియమక పత్రాన్ని ఎస్సి విభాగం రాష్ట్ర చైర్మన్, మానుకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సూర్య కిరణ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎస్సీలకు అందించడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.



# రైతు నేత గొంగిడి మహేందర్ రెడ్డికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు



**ఆత్మకూర్ ఎం మే 8 (ప్రజాజ్యోతి)**

మాజీ డీసీసీబీ చైర్మన్, మాజీ టెస్కాబ్ వైస్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర సమితి రైతు విభాగం ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఆత్మకూర్ మండల పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, రైతుల సంక్షేమానికి గొంగిడి మహేందర్ రెడ్డి విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, రాఘవపురం సర్పంచ్ ఎరుకల యశ్వంత్ గౌడ్, మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, కోరే బిక్షపతి, పట్టణ వార్డు సభ్యులు గడ్డం సతీష్, గట్టు విశాల్, మండల నాయకులు నాతి రాజు గౌడ్, గట్టు శంకర్, రంగ సత్యనారాయణ, కొండపల్లి అబ్బసాయిలు, కూరెళ్ల వినయ్, బోడిగే వెంకటయ్య, బొక్క వెంకట్ రెడ్డి, గార్ధసు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా సాధారణ బదిలీల ప్రక్రియ పూర్తి చేయాలి : అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

**భువనగిరి మే 08(ప్రజా జ్యోతి న్యూస్)**

జి.ఓ. ఎం.ఎస్. నెంబర్ 38 ప్రకారం ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ సాధారణ బదిలీల ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. శుక్రవారం సాధారణ బదిలీలపై నిర్వహించిన సమావేశంలో ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఒక కార్యాలయం లేదా విభాగంలో 40 శాతం కంటే ఎక్కువ మంది ఉద్యోగులను బదిలీ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అలాగే ఒకే స్థానంలో నాలుగు సంవత్సరాలు పూర్తి చేసిన ఉద్యోగులను సాధారణ బదిలీల పరిధిలోకి తీసుకోవాలని స్పష్టం చేశారు. బదిలీల ప్రక్రియలో ఎలాంటి వివక్ష లేకుండా సీనియారిటీ, పని చేసిన కాలం, పరిపాలనా అవసరాలను పరిగణనలోకి తీసుకొని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల అభ్యర్థనలు, ఖాళీల వివరాలు, శాఖల అవసరాలను సమన్వయం చేస్తూ నిబంధనలకు అనుగుణంగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, జిల్లా జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, జడ్పీ సీఈవో శోభారాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కార్పొరేషన్ రుణాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి - కమిషనర్ శ్రీనివాస్

**మిర్యాలగూడ,మే08,( ప్రజాజ్యోతి ):**

నిరుద్యోగులు కార్పొరేషన్ ద్వారా అందించే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్ కోరారు. మిర్యాలగూడ పట్టణంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2025- 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువతీ యువకులలో




అర్హత కలిగిన లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని జ్యోతిరావు పూలే బీసీ భవన్ లో బ్యాంకు అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమ



ముఖ్యఅతిథి మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఆన్లైన్ దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు బ్యాంకర్స్ అర్హత, అనుభవాన్ని బట్టి లోన్లు మంజూరు చేస్తారన్నారు. నిరుద్యోగులు అవకాశాన్ని ఉపయోగించు కోవాలన్నారు . ఈ కార్యక్రమంలో 157 మంది దరఖాస్తుదారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అవుట శీను, మర్రి అంజిబాబు, పెద్ది శ్రీనివాస్ గౌడ్, వడ్డేపల్లి శ్రీనివాస్, పుట్టపాక శ్రీనివాస్, ప్రసున్న జన్నపాల సునీత, కిరణ్ కుమార్ మెప్మా టిఎంసి పి.బక్కయ్య సిఓలు ఎం.శ్రీనివాస్,వెంకటేశ్వర్లు సతీష్ బ్యాంక్ పాల్గొన్నారు.

# గండమల్ల రాజేందర్ వివాహానికి హాజరైన దైద రవీందర్

కట్టంగూర్ మండలానికి చెందిన నమస్తే తెలంగాణ రిపోర్టర్ గండమల్ల యల్లయ్య సోదరి కుమారుడు గండమల్ల రాజేందర్ (బంటి) వివాహ మహోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మండలం మాజీ జెడ్పిటిసి సుంకరబోయిన నరసింహ యాదవ్, కట్టంగూర్ సర్పంచ్ ముఖముల శ్యామల-శేఖర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిరుమల్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే మాజీ ఎంపిటిసి గొర్ల సత్తయ్య, యూత్



కాంగ్రెస్ నాయకులు కొండి దిలీప్ రెడ్డి, మాధవ రెడ్డి, గంజి సాయికుమార్, గద్దపాటి వెంకన్న, పెద్దపార్టి యాదయ్య, గద్దపాటి నరేష్ తదితరులు హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# బైకును ఢీకొట్టిన కారు.. ఒకరు మృతి,మరొకరి గాయాలు

**మిర్యాలగూడ, మే 08,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామ శివారులోని జప్తి వీరప్పగూడెం రోడ్డుపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బైకును కారు బలంగా ఢీకొట్టడంతో ధనావత్ లక్ష్మి (60) మృతి చెందగా, ధనావత్ వెంకటేష్ గాయాల పాలయ్యాడు. రూరల్ సీఐ పి.ఎన్.డి ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం బుడ్డి తండా రాజేంద్రనగర్ కు చెందిన ధనావత్ వెంకటేష్ మిర్యాలగూడ వైపు వస్తుండగా అదే గ్రామానికి చెందిన మృతురాలు లక్ష్మి లిఫ్ట్ అడగడంతో బైక్ పై ఎక్కించుకొని వస్తుండగా, వెంకటాద్రిపాలెం శివారులో షిఫ్ట్ కారు డ్రైవర్ నిర్లక్ష్యంగా వేగంగా వాహనం నడుపుతూ మోటార్ సైకిల్ ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో దనావత్ లక్ష్మి తలకు తీవ్ర గాయాలు కాగా మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం లక్ష్మయ్య తెలిపారు.



# ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు..

**నూతనకల్...మే 08 (ప్రజా జ్యోతి):**

లయన్స్ క్లబ్ నూతనకల్ వారి ఆధ్వర్యంలో నూతనకల్ వైద్య బృందం సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్యాన్ని అందించడం అభినందనీయమని సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్య, వైద్య, సామాజిక సేవా కార్యక్రమాలను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తూ పేద ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న లైన్స్ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహించాలని దానికి తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. శిబిరంలో 50 మందికి పరీక్షలు నిర్వహించే 13 మందికి ఆపరేషన్ అవసరమని నిర్ధారించి వారిని ఆసుపత్రికి తరలించినట్లు వైద్య బృందం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి,క్లబ్ అధ్యక్షులు బందు కృష్ణయ్య,కార్యదర్శి నాగం సుధీర్ రెడ్డి,ప్రోగ్రాం చైర్మన్ నాగుల్ మీరా,బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సాబాది వెంకటరెడ్డి,ఏలేటి నారాయణరెడ్డి,ఇమామలి, రామకృష్ణారెడ్డి,మేడిపల్లి శ్రీనివాస్,మాత హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కులాంతర వివాహాలు సామాజిక సమానత్వానికి పునాది

## సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

చిట్యాల మే 08 (ప్రజాజ్యోతి ప్రతినిధి): కులాంతర వివాహాలు చేసుకున్న యువ జంటలు సమాజానికి ఆదర్శంగా నిలవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ,పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎస్. వీరయ్య అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో జరిగిన ఎస్ఎఫ్ఐ నకిరేకల్ డివిజన్ అధ్యక్షులు అరూరి ప్రణీత్ శ్రీవాణిల కులాంతర వివాహానికి వారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ



కులాంతర వివాహాలు సమాజంలో సామాజిక సమానత్వాన్ని పెంపొందిస్తాయని ఆకాంక్షించారు.ఈ ఆదర్శ వివాహాన్ని అంగీకరించి ప్రోత్సహించిన ఇరువురి కుటుంబాల తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను వారు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి టి. స్కైలాబ్ బాబు, గ్రామ సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, బొజ్జ చిన్న వెంకులు, అవిశెట్టి శంకరయ్య, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్,సీపీఎం మండల నాయకులు అరూరి శ్రీను, పంది నరేష్,నెలికంటి నర్సింహా మరియు వివిధ ప్రజా సంఘాల నాయకులు అంతటి స్వామి, దేశబోయిన నర్సింహా, అరూరి శంభయ్య, సుర్కంటి మోహన్ రెడ్డి, అరూరి నర్సింహా, ఆడపు రమేష్, బొడ్డుపల్లి శ్రీను,గోలి సాయి కిరణ్, విఘ్నేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆర్డీవోను కలిసిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్

మిర్యాలగూడ, మే 08,( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడ నూతన ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన ఎస్. రమణారెడ్డి ని శుక్రవారం ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు మరియు నియోజకవర్గ అభివృద్ధిపై ఆయనతో చర్చించారు. ప్రజలకు పారదర్శకమైన పరిపాలన అందించే దిశగా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని ఎమ్మెల్సీ సూచించారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



# మానవత్వానికి ప్రతీకగా రెడ్ క్రాస్

భువనగిరి మే 08(ప్రజాజ్యోతి న్యూస్)

అంతర్జాతీయ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ కలెక్టర్ వెంకారెడ్డి, రెడ్ క్రాస్ వ్యవస్థాపకుడు హెన్రీ డ్యునాంట్ చిత్రపటానికి నివాళులర్పించి జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెడ్ క్రాస్ సంస్థ యుద్ధాలు, ప్రకృతి వైపరీత్యాలు, అంటువ్యాధుల సమయంలో కులమతాలకు అతీతంగా సేవలందిస్తూ మానవత్వాన్ని నిలబెడుతోందని అన్నారు. కోవిడ్, వరదల సమయంలో వాలంటీర్లు చేసిన సేవలు అభినందనీయమని కొనియాడారు.రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు, సీపీఆర్ అవగాహన కార్యక్రమాల ద్వారా సమాజానికి ఎంతో మేలు జరుగుతోందని తెలిపారు. యువత సేవా భావంతో ముందుకు వచ్చి రెడ్ క్రాస్ కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.




# మత్స్య రంగాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

భువనగిరి మే 08(ప్రజా జ్యోతి న్యూస్)

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా మత్స్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "రైతు వారము" కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పాల్గొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలో మత్స్య రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. చెరువుల అభివృద్ధి, చేప పిల్లల పంపిణీ, ఆధునిక పరికరాల అందజేత, స్వయం ఉపాధి అవకాశాల కల్పన వంటి పథకాలను మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.చేపల పెంపకం, మత్స్య సంపద అభివృద్ధి, రైతుల ఆదాయ వృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలపై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. రైతులు, మత్స్యకారులు శాస్త్రీయ పద్ధతులు అనుసరించి అధిక దిగుబడులు సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అధికారి రాజారామ్, సైంటిస్ట్ నాగరాజు, కో-ఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రార్ వెంకట్రెడ్డి, మత్స్యకార సంఘాల సభ్యులు తదితరులు






పాల్గొన్నారు.

# దిగుమతి అయిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలి.. తహసిల్దార్ శ్రీనివాసరావు..

నూతనకల్... మే 08 (ప్రజా జ్యోతి):

ధాన్యం మిల్లులలో దిగుమతి అయిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలని కొనుగోలు కేంద్ర నిర్వాహకులను మండల తహసిల్దార్ శ్రీనివాసరావు ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ను పరిశీలించి రెండు లారీలకు సరిపడా ధాన్యము కాంటా వేసి ఉండడంతో కాంట్రాక్టర్ తో మాట్లాడి వెంటనే లారీలను ఏర్పాటు చేయుటకు ఆదేశించారు.తాలు లేకుండా రైతులు ధాన్యమును శుభ్రపరిచి నాణ్యతను పాటించాలని సూచించారు.అకాల వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున రైతులందరూ టార్పలిన్ పట్టాలను ఎప్పటికప్పుడు కప్పి ధాన్యపురాశులను భద్రపరుచుకోవాలని పేర్కొన్నారు.లారీలలో ఎగుమతి చేసిన ధాన్యమును మిల్లులలో దిగుమతి చేసుకునేటట్లుగా తాము సివిల్ సప్లై సిబ్బందితో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# జనాభా గణన చేయడానికి వచ్చే ఉపాధ్యాయులకు సహకరించాలి.. తహసీల్దార్

రాజాపేట: మే 8(ప్రజా జ్యోతి ) ఈ నెల 11నుండి జనాభా గణన ప్రక్రియ ప్రారంభం అవుతున్నందున రాజాపేట మండల ఛార్జ్ ఆఫీసర్, తహసీల్దార్ వల్లపు ప్రదీప్ మండల ప్రజలకు శుక్రవారం పలు సూచనలు చేశారు.జనాభా గణన చేయడానికి వచ్చే ఉపాధ్యాయులకు ప్రజలు సహకరించి అడిగిన సమాచారం అందించాలని కోరారు. ఇట్టి సమాచారం ఇవ్వడం వలన ఎటువంటి సంక్షేమ పథకాలు రద్దు కావు అని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి లు , గ్రామ పంచాయతీ సిబ్బంది అందుబాటులో ఉండి జనాభా గణన చేసే ఉపాధ్యాయులకు



సహకరించాలని తెలిపారు. జనాభా లెక్కల వలన మన దేశ అభివృద్ధి కి మౌలిక సదుపాయాలు మెరుగు పరచడం కోసం ఉపయోగపడుతుంది అని తహసీల్దార్ తెలిపారు.


# రాజాపేట లో శ్రీ అభయాంజనేయ స్వామి ధ్వజస్తంభ, విగ్రహాల ప్రతిష్ఠోత్సవం.....

రాజాపేట, మే 8 (ప్రజా జ్యోతి ) భక్తుల జయజయ ధ్వానాలు..... వైదిక బ్రాహ్మణుల మంత్రో చ్ఛరణాలు..... సాంప్రదాయ కార్యక్రమాలు..... దాతలు భక్తుల చప్పట్లు.... మేళ తాళాల మధ్య సాంప్రదాయ బద్ధంగా ధ్వజస్తంభ సూర్యనారాయణ మూర్తి సంతాన నాగేంద్ర స్వామి వారి విగ్రహాల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. శుక్రవారం ఉదయం 10:54 నిమిషములకు రాజాపేట లోని శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయం వద్ద ఈ మహోత్సవ కార్యక్రమాన్ని జరిపారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల రాజేశ్వర శర్మ ఆధ్వర్యంలో వైదిక కార్యక్రమానిర్వహణ జోషి మల్లకార్జున శర్మ, చలివేదుల రాజేశ్వర శర్మ బృందం పూజారి కార్యక్రమాలు నిర్వహించగా అభయాంజనేయ స్వామి దేవాలయం కమిటీ సభ్యులు భక్తులు పెరికకుల సంఘం వారు కార్యక్రమాన్ని



చేపట్టారు. ఉదయం దేవత పూజలు గురు వందనం హోమం గర్తన్యాసం యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, బలిహరణం పూర్ణాహుతి మహదాశీర్వచనం తీర్థ ప్రసాద వితరణ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. గౌరవ అధ్యక్షులు సోమసాని రాజమల్లయ్య, అధ్యక్షులు బెడిద నర్సింలు, జిల్లా పెరిక సంఘం అధ్యక్షులు మేడిశెట్టి సత్యనారాయణ పుణ్య దంపతులు పూజారి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాతలు భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా ఆలయ పరిసరాలతో పాటు గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. మూడు రోజులపాటు సాంప్రదాయ బద్ధంగా జరిగిన కార్యక్రమం ముగిసిందని ఆలయ అర్చక స్వాములు చలివేదుల రాజేశ్వర శర్మ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమ విజయవంతంలో భాగస్వాములైన దాతలు భక్తులు నిర్వాహకులు సేవకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

## దూది వెంకటాపురం చెరువు మట్టి విక్రయానికి పాలకవర్గం సిద్ధం....



రాజాపేట, మే 8, (ప్రజా జ్యోతి ) రాజాపేట మండలం దూది వెంకటాపురం చెరువు నుండి మట్టితోడేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం సిద్ధమైంది. అందుకోసం ఇటుక బట్టి వ్యాపారులతో చర్చలు జరిపి ధరను కూడా నిర్ణయించారు. గుడ్ విల్ ఇచ్చేందుకు మట్టి మాఫియా లీడర్లు సిద్ధమయ్యారు. సర్పంచ్ ఉప సర్పంచ్ నేతృత్వంలో శాంపిల్ గా రెండు టిప్పర్ల మట్టిని కూడా ఇటీవల ఇటిక బట్టీలకు తరలించి ఒప్పందాలకు కుదుర్చుకున్నారు. కాగా కొందరు ప్రజలు ఆక్షేపించడంతో గందరగోళం నెలకొంది. మైనింగ్,,రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారుల అనుమతులు లేకుండానే మట్టిని తరలిస్తున్నారు. అధికారులు పరోక్షంగా మద్దతిస్తున్నారని వాదన నెలకొంది. ఈ విషయంపై కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# తీసుకున్న డబ్బులు అడిగినందుకు మరదలి హత్య

### శ్రీశైలం అడవుల్లోకి మృతదేహాన్ని తరలింపు..
### అక్కడే లోయలో తగలబెట్టిన నిందితులు
### హత్య అనంతరం కాశీకి వెళ్లిన దంపతులు
### సూర్యాపేట జిల్లాలో సంచలనం



**గరిడేపల్లి,మే 08(ప్రజా జ్యోతి):**

తన దగ్గర తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగినందుకు మరదలును తన భార్యతో కలిసి హత్య చేసి తమకు ఏది తెలియనట్టు కాశీకి వెళ్లి వచ్చామని పెద్దలను నమ్మించే ప్రయత్నం చేస్తూ పోలీసులు అడ్డంగా దొరికిన సంఘటన సూర్యాపేట జిల్లాలో వెలుగులోకి వచ్చింది.డబ్బులు అడిగినందుకు మరదల్నే బావ హత్య చేసిన ఘటన జిల్లాలో సంచలనం సృష్టిస్తోంది. ప్రస్తుతం ఈ హత్యపై స్థానికంగా పెద్ద చర్చ జరుగుతుంది.

**అసలు ఏం జరిగింది..!?**

గరిడేపల్లి మండలం కల్వపల్లి గ్రామానికి చెందిన గోవిందు తన భార్య మహాలక్ష్మి (మాజీ ఎంపీటీసీ) చిన్నమ్మ కూతురు నాగలక్ష్మి. నాగలక్ష్మి సొంత ఊరు అనంతగిరి మండలంలోని మొగలాయి కోట .నాగలక్ష్మి కి కాపుగల్లు కి చెందిన బాడీసె వేణు తో 8 సంవత్సరాల క్రితం వివాహం అయింది.అప్పటినుండి నాగలక్ష్మి తన భర్తతో కలిసి వచ్చి కాల్వ పల్లి లోనే ఉంటుంది.వారివురికి సంతానం లేకపోవడంతో ఓ అమ్మాయిని దత్తత తీసుకుని కాల్వపల్లి లో 3 సంవత్సరాలు నివాసం ఉన్నారు. ఈ క్రమంలో వేణు మద్యానికి బానిస కావడంతో మరణించాడు. భర్త మరణం తర్వాత పాపను అమ్మమ్మ ఇంటికి కోదాడ (ప్రస్తుతం )పంపించిన నాగలక్ష్మి తన బావ అయిన పొర్ల గోవిందు ఇంటి వద్దే ఉంది. ఇటీవల కాలంలో వారి మధ్య గొడవలు జరుగుతుండడంతో నాగలక్ష్మి కోదాడ వెళ్లి తన అమ్మ గారి ఇంటి వద్ద ఉంటుంది .రెండు నెలల క్రితం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనీ ఎన్టీఆర్ జిల్లా కోనాయిపాలెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తిని వివాహం చేసుకుని అక్కడే ఉంటుంది. తమకు చెప్పకుండా నాగలక్ష్మి రెండవ పెళ్లి చేసుకోవడం తో పొర్ల గోవిందు ఆక్రోశానికి లోనట్లు తెలుస్తుంది.

**బావకు ఇచ్చిన డబ్బులు అడిగినందుకే హత్యనా..!?**

నాగలక్ష్మి తన భర్త చనిపోయిన తర్వాత బావ గోవింద్ దగ్గర ఉంటుంది. తన మద్దతు భర్త ఉన్న సమయంలో సంపాదించుకున్న ఆస్తులు 2చోట్ల ప్లాట్లు కొంత బంగారం రూ.10 లక్షల నగదు ఉన్నాయి. భర్త చనిపోయిన తర్వాత ఈ ఆస్తులన్నీ గోవిందు మెయింటెన్ చేసినట్లు తెలుస్తుంది. అయితే ఈమె పెళ్లి చేసుకొని ఆమె రెండవ భర్త వద్ద ఉంటుండడంతో తనకు సంబంధించిన ప్లాట్లు , నగదు , బంగారం ఇవ్వాలని తన బావ గోవిందును అక్క మహాలక్ష్మి ను అడిగినట్లు తెలుస్తుంది. అయితే నాగలక్ష్మి పెళ్లి చేసుకోపోతే ఆస్తులన్నీ మా దగ్గరే ఉండేవని ఈమె పెళ్లి చూసుకోవడం వలన ఆస్తులన్నీ ఆమెకు ఇవ్వాల్సి వస్తుందని గ్రహించి హత్యకు పాల్పడ్డట్లు తెలుస్తుంది.

**నమ్మించి పిలిపించి హత్య ..**

నాగలక్ష్మి రెండో భర్త కు ముగ్గురు పిల్లలు ఉన్నారు. అందులో పెద్దమ్మాయి పెళ్లి సంబంధం కుదిరింది. అమ్మాయి పెళ్లి కోసం తనకు ఇవ్వవలసిన డబ్బులు ఇయ్యాలని బావ గోవిందును నాగలక్ష్మి అడిగింది.గోవిందు వద్ద ఉన్న నాగలక్ష్మి కి సంబంధించిన ఆస్తులన్నీ ఇస్తానని నాగలక్ష్మి ని పిలుస్తాడు. ఆ తర్వాత ఆమెతో గొడవపడి కారులో తీసుకెళ్లి నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం ఆలగడప వద్ద హత్య చేసినట్లు సమాచారం. హత్య చేసిన తర్వాత ఆ శవాన్ని దాచిపెట్టి ఆ తర్వాత కారులో పెట్టి శ్రీశైలం దగ్గర అడవులలోనికి తీసుకువెళ్లి అక్కడ ఉన్న లోయల పెట్రోల్ తో మృతదేహాన్ని కాల్చి లోయలో పడవేసినట్లు సమాచారం.

**భార్య భర్త ఫిర్యాదుతో రంగంలో దిగిన పోలీసులు..**

తన భార్య నాగలక్ష్మి ఏప్రిల్ 24న తన బావ వద్దకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిన తన భార్య రాకపోవడంతో అనుమానంతో భర్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అయితే గత కొంతకాలంగా తన భార్య నాగలక్ష్మి కి భర్త గోవిందుకు మధ్య వివాదం జరుగుతుండడం, తన భార్య కనకపోవడం వెనక వాళ్ళ ప్రమేయం ఉండవచ్చునని అనుమానంతో ఫిర్యాదు చేశాడు.అదే కోణంలో ధర్యాప్తు చేపట్టిన పోలీసులు వారిని అడువులోకి తీసుకొని విచారణ చేయగా హత్య చేసినట్లు ఒప్పుకొని మృతదేహాన్ని కాల్చిన ప్రదేశాన్ని కూడా చూపించినట్లు సమాచారం.

# మైనారిటీ అభ్యర్థులకు యూపీఎస్సీ- సీఎస్ఏటీ ఉచిత శిక్షణ

భువనగిరి మే 08(ప్రజాజ్యోతి న్యూస్)

తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యూపీఎస్సీ -- సీఎస్ఏటీ 2026 పరీక్షకు ఉచిత శిక్షణ నిర్వహించనున్నట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి శ్రీమతి ఎం. జయమ్మ తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి మొత్తం 100 మంది మైనారిటీ అభ్యర్థులకు ఈ శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు. రిజర్వేషన్ నిబంధనల ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33 శాతం, వికలాంగులకు 3 శాతం సీట్లు కేటాయించనున్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన సాధారణ లేదా ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీ అభ్యర్థులు ఈ శిక్షణకు అర్హులని తెలిపారు. హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్లో మొదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులు తప్పనిసరిగా ప్రవేశ పరీక్షకు హాజరు కావాలని సూచించారు. ప్రవేశాలు పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన ఉంటాయని పేర్కొన్నారు.ఆన్లైన్ దరఖాస్తులు మే 7వ తేదీ నుంచి స్వీకరిస్తుండగా, దరఖాస్తుల చివరి తేదీ మే 31గా నిర్ణయించారు. జూన్ 14న అన్ని జిల్లా కేంద్రాల్లోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అర్హత, ఆసక్తి కలిగిన మైనారిటీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి కోరారు.2